మా కలం - సామాన్యుడి బలం


స్వర్ణసాగరం

CELL : 9440352036

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104 జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
9440352036
ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్
సంపుటి : 1, సంచిక : 206
పేజీలు : 8, వెల : 2-00
సోమవారం 2 నవంబర్ 2026



నగరపాలక ఎన్నికల్లో
ఓటర్ల అనాసక్తి!

నగరవ్యాప్తంగా 55.35 శాతానికే పరిమితమైన పోలింగ్

అత్యధికంగా 86వ వార్డులో 71.93 శాతం

అత్యల్పంగా 15వ వార్డులో 38.70 శాతం

19 వార్డుల్లో 50 శాతానికి లోపే పోలింగ్

మహిళా ఓటర్లదే పైచేయి.. పురుషుల కంటే 6,211 మంది అధికం

విజయవాడ, స్వర్ణసాగరం:

నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో లేకపోవడం వార్డులవారీ పోలింగ్ గణాంకాల్లో స్పష్టమవుతోంది. నగరవ్యాప్తంగా మొత్తం 8,05,797 మంది ఓటర్లు ఉండగా, వారిలో 4,46,021 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం పోలింగ్ శాతం 55.35గా నమోదైంది. అంటే దాదాపు 44.65 శాతం మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మూడు సర్కిళ్లవారీగా పరిశీలిస్తే సర్కిల్-2లో అత్యధికంగా 57.55 శాతం పోలింగ్ నమోదుకాగా, సర్కిల్-1లో 54.43 శాతం, సర్కిల్-3లో 53.95 శాతం నమోదైంది. వార్డులవారీగా చూస్తే సర్కిల్-2 పరిధిలోని 86వ వార్డులో అత్యధికంగా 71.93 శాతం పోలింగ్ నమోదైంది. ఇదే సర్కిల్‌లోని 83, 85వ వార్డుల్లో 64.70 శాతం చొప్పున ఓటింగ్ జరిగింది. సర్కిల్-3లో 26వ వార్డు 65.25 శాతంతో ముందుండగా, సర్కిల్-1లో 46వ వార్డులో 62.11 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు అత్యల్ప పోలింగ్ నమోదైన వార్డుగా సర్కిల్-3 పరిధిలోని 15వ వార్డు నిలిచింది. ఇక్కడ కేవలం 38.70 శాతం మంది మాత్రమే ఓటు వేశారు. సర్కిల్-3లోని 3వ వార్డులో 41.94 శాతం, సర్కిల్-2లోని 60వ వార్డులో 42.37 శాతం, సర్కిల్-3లోని 2వ వార్డులో 44.48 శాతం పోలింగ్ నమోదైంది. సర్కిల్-1లోని 31వ వార్డులో 45.13 శాతం మాత్రమే ఓటింగ్ జరిగింది. మొత్తం 86 వార్డుల గణాంకాలను పరిశీలిస్తే 19 వార్డుల్లో పోలింగ్ 50 శాతం కూడా దాటలేదు. ముఖ్యంగా సర్కిల్-1లో ఏడు, సర్కిల్-2లో నాలుగు, సర్కిల్-3లో ఎనిమిది వార్డుల్లో ఈ పరిస్థితి నెలకొంది. మరోవైపు 60 శాతానికి పైగా పోలింగ్ నమోదైన వార్డులు కూడా గణనీయంగానే ఉన్నాయి. ఓటింగ్‌లో మహిళలు పురుషుల కంటే అధికంగా పాల్గొన్నారు. మొత్తం 2,26,078 మంది మహిళలు, 2,19,867 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళా ఓటర్లు 6,211 మంది అధికంగా ఉన్నారు. మొత్తంగా సగటు పోలింగ్ 55 శాతాన్ని దాటినప్పటికీ, దాదాపు 45 శాతం మంది ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉండటం, కొన్ని వార్డుల్లో పోలింగ్ 40 శాతం లోపే నమోదవడం నగర ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యంపై చర్చకు తావిస్తోంది.



ముంచుకొస్తున్న
ముప్పు

- ఒంగోలుకు530 కి.మీ. దూరంలో కేంద్రీకృతం
- నేటి ఉదయానికి తీవ్ర తుఫాన్‌గా బలపడే అవకాశం
- అర్ధరాత్రి తరువాత ఒంగోలుకు సమీపంలో తీరం దాటుతుందని అంచనా
- నేడు, రేపు దక్షిణ కోస్తా జిల్లాల్లో కుంభవృష్టి
- తీరం దాటే సమయంలో పెనుగాలులు
- రాయలసీమ జిల్లాల్లోనూ భారీ వర్షాలు
- ప్రధాన ఓడరేవుల్లో ఒకటో నంబరు హెచ్చరిక
- అర్నబ్ నుంచి కోలుకోకముందే మరో ముప్పు

3లో

పోలింగ్ ప్రశాంతం

మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ పూర్తి

- 3న ఓట్ల లెక్కింపు.. అదే రోజు ఫలితాలు
- 92 పట్టణ స్థానిక సంస్థల్లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- సాయంత్రం 5 గంటలకు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం
- విజయవాడ 55వ డివిజన్‌లో రెండున్నర గంటల అదనపు సమయం
- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రతకు ఏర్పాట్లు
- పోలింగ్ సరళిపై 12 జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ సమీక్ష



అమరావతి, స్వర్ణసాగరం


ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థల్లో ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు, ఫిర్యాదులు మినహా పోలింగ్ ప్రక్రియ సాధారణంగా సాగినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్‌పై గుర్తుల ముద్రణలో - మిగతా3లో



సిక్కుల గాయాలపై
కాంగ్రెస్ మళ్లీ ఉప్పు చల్లింది!

- 1984 అల్లర్ల వార్షికోత్సవం రోజే ఢిల్లీలో ర్యాలీ ఎందుకు?
- కాంగ్రెస్, రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- వేలాది మంది సిక్కులను సజీవ దహనం చేశారు
- బాధితులకు మోదీ ప్రభుత్వం న్యాయం చేసిందని వెల్లడి
- సోనియా గాంధీ ప్రధాని కల నెరవేరదంటూ వ్యాఖ్యలు

2



రంపం దాడి ఉన్మాదిపై
పోలీసుల కాల్పులు

- రెండు మోకాళ్ల కిందిభాగంలో ఆరు బుల్లెట్లు
- తప్పించుకునే ప్రయత్నంలో పోలీసులపై దాడికి నిందితుడి యత్నం
- ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారన్న ఎస్పీ జగదీశ్


3లో



రీపోలింగ్ జరిగితేనే
ఓటు వేస్తా

- ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్!
- పులివెందులలో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్
- 70 పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ ఏజెంట్లను అడ్డుకున్నారని ఆరోపణ
- ఆర్వో కార్యాలయం ఎదుట ఏజెంట్లతో కలిసి బైఠాయింపు
- ఎన్నికల ప్రక్రియను రద్దు చేసి మళ్లీ పోలింగ్ జరపాలని వినతి
- కలెక్టర్, ఎస్పీ నివేదికల ఆధారంగా నిర్ణయం: రాష్ట్ర ఎన్నికల సంఘం

3లో



సంయమనమే
మన బలం

- కూటమి శ్రేణులకు సీఎం దిశానిర్దేశం
- పోలింగ్ శాతం పెంచేందుకు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలి
- వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేలా సహకరించాలి
- ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- అవాంఛనీయ ఘటనలపై వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలి

3లో

స్వర్ణసాగరం
ప్రాంతీయ తెలుగు దినపత్రిక

జ్ఞానేశ్ జైలుకే!



స్వర్ణసాగరం న్యూఢిల్లీ

బీజేపీ ఓట్ల చోరీ, 'సర్' పేరిట అక్రమాల్లోభాగస్వామి అయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ జైలుకు వెళ్లక తప్పదంటూ ఇండి కూటమి కదం తొక్కింది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. జ్ఞానేశ్‌కు ఉద్వాసన పలికే వరకు తమ పోరు ఆగదని స్పష్టం చేసింది. 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరిట ఆదివారం ఇండి కూటమి ఢిల్లీలో మెగా ర్యాలీ, రాంలీలా మైదానంలో సభ నిర్వహించింది. ఇండి కూటమి నేతలంతా ఇందులో పాల్గొని బీజేపీ ఓట్ల చోరీపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. ఆదివారం మధ్యాహ్నం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష నేతలు మింటో రోడ్, కన్నాట్ ప్లేస్ జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిపక్ష నేతలంతా ఒకే ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించారు. దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 'ఓటు దొంగలు గద్దె దిగాలి. ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి' అంటూ నినాదాలు చేశారు. వారంతా చేరుకోవడంతో రాంలీలా మైదానం నిండిపోయింది.మైదానం వెలుపల కూడా పెద్ద సంఖ్యలో జనం నిలిచిపోయారు. పది లక్షల మంది వస్తారని ప్రతిపక్షాల నేతలు చెప్పినప్పటికీ.. రెండు లక్షల మంది వరకు వచ్చినట్టు అంచనా వేస్తున్నారు. మెగా ర్యాలీకి సారథ్యం వహించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, ప్రియాంకా గాంధీ, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, సమాజ్‌వాదీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, తృణమూల్ చీఫ్ మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తదితరులు సభలో ప్రసంగించారు.

మోదీ ప్రభుత్వం గద్దె దిగాలి: ఖర్గే

పోలీసులు, సీబీఐ, ఈడీ వంటి సంస్థలను చూపి బెదిరిస్తే.. ఇండి కూటమి బెదిరిపోదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఓట్ల చోరీ ద్వారా బీజేపీ ప్రజలను విడదీయాలని చూస్తోందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపినప్పుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలుగుతామని, 'మోదీని తొలగించాలి.. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి' అని పిలుపునిచ్చారు. ఇండి కూటమి పక్షాలతో పాటు పౌర సమాజం, విద్యార్థులు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

ఫ్లాప్ షో: బీజేపీ

రాంలీలా మైదానంలో ఇండి కూటమి సభ ఒక ఫ్లాప్ షో అని బీజేపీ విమర్శించింది. సభకు 10 లక్షల మంది వస్తారని కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకున్నారని, తీరా చర్ఛీస్త మైదానమంతా ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చిందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. రాంలీలా మైదానంలో వేసిన 28 వేల కుర్చీల్లోనే దాదాపు 7 వేల కుర్చీలు ఖాళీగా ఉన్నాయని, ట్రిక్ ఫోటోగ్రఫీ ద్వారా కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలు జరిగితే, ఇప్పుడు ఆయన అనుభవిస్తున్న ప్రతిపక్ష నేత పదవి, ఆయన కూటమి ఎంపీల పదవులు కూడా అక్రమమేనని పేర్కొన్నారు.

కేవలం ఓట్ల చోరీ కాదు.. ప్రజాస్వామ్యానికి ద్రోహం: రాహుల్

దేశంలో జరుగుతున్నది సాధారణ ఓట్ల చోరీ కాదని.. అది ప్రజల గొంతుకను దొంగిలించడమని, ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ద్రోహమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు.. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా, ఓటర్ల జాబితాల్లో పేర్లు తొలగించడం, చేర్చడం ద్వారా అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌ను పదవి నుంచి తొలగించడమే దేశాన్ని సరైన దారిలోకి తీసుకెళ్లే తొలి అడుగు అని పేర్కొన్నారు. 2024 ఎన్నికల తర్వాత 15 శాతం భారతీయ ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని.. దీనివల్ల మొత్తం ఎన్నికల ప్రక్రియే ప్రహసనంగా మారిందని పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాల ద్వారానే మోదీ, షా ప్రధాని, హోంమంత్రి అయ్యారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఎక్కడికీ వెళ్లరని అమిత్ షా అంటున్నారని, మోదీ పదవి వదిలి పారిపోవాలనుకున్నా తాము వదిలిపెట్టే ప్రసక్తే లేదని... జ్ఞానేశ్ తర్వాత మోదీనే వెంటాడుతామని చెప్పారు. ఇక కులం, మతం, వర్గం, ఆర్థిక, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా దేశంలో అందరికీ సమాన అవకాశాలు లభించాలని పేర్కొంటూ 'శివుడి బరాత్'ను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "శివుడి బరాత్ గురించి అంతా వినే ఉంటారు. అందులో ఎలాంటి బేధం లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చు. ఆ తాండవంలో ఎవరైనా నృత్యం చేయవచ్చు. ఎవరైనా అక్కడికి వెళ్లవచ్చు. మాకు అలాంటి భారతదేశమే కావాలి. అదానీ వంటి ఎవరో కొందరు వ్యక్తులకే అన్నీ సొంతమయ్యే దేశం కాదు. అలాంటి దేశాన్ని మేం కోరుకోవడం లేదు" అని వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యాన్ని లూటీ చేశారు: మమతా బెనర్జీ

బెంగాల్‌లో తమ పార్టీ ఓడిపోలేదని, ఓట్ల చోరీతో బీజేపీ గెలిచిందని తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. బీజేపీ నేతలు దేశ రాజ్యాంగాన్ని దెబ్బతీసి, ప్రజాస్వామ్యాన్ని లూటీ చేశారని ఆరోపించారు. మహిళల గౌరవం దెబ్బతీశారని, ఆఖరికి దేవుడి చందాలను కూడా దొంగతనం చేశారని విమర్శించారు. మోదీ గద్దె దిగాల్సిందేనని, బెంగాల్‌లో బీజేపీకి గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు.

శకునిలా సీఈసీ జ్ఞానేశ్: తేజస్వీ యాదవ్

రాంలీలా మైదానంలో సంప్రదాయంగా రామాయణం జరుగుతుందని, ఇప్పుడు ఓట్లు చోరీ చేసిన వారిపై తాము కురుక్షేత్ర యుద్ధం మొదలుపెట్టామని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ చెప్పారు. సీఈసీ జ్ఞానేశ్ మోదీ కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని.. శకునిలా మారిపోయారని ఆరోపించారు. శకుని మోసపూరిత ఆట ఆడటంతోనే తాము యుద్ధం చేయక తప్పడం లేదని పేర్కొన్నారు.

యూపీ నుంచే బీజేపీ పతనం: అఖిలేశ్

రాంలీలా మైదాన్ ప్రజాస్వామ్య యుద్ధానికి ఒక హల్దీ ఘాట్‌గా మారిందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ అన్నారు. 1576లో మొఘల్ సామ్రాజ్యానికీ, మేవార్ రాజ్యానికీ జరిగిన యుద్ధాన్ని ప్రస్తావించారు. ఉత్తరప్రదేశ్ ద్వారా అధికారంలోకి వచ్చిన వారందరూ.. తిరిగి ఉత్తరప్రదేశ్ ద్వారానే నిష్క్రమించక తప్పదన్నారు. ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారణాసి ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌కు డబుల్ జీరో ఇచ్చి బుద్ధి చెప్పారన్నారు. 2022లో ఓట్ల చోరీతోనే యూపీలో బీజేపీ గెలిచిందన్నారు.

ఇంటింటా అజిత్ రెడ్డి ద్విచక్రయాత్ర



అన్ని గ్రామాల్లో అజిత్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం..
పార్టీలకతీతంగా మద్దతు
మైనార్టీ సోదరులతో టీడీపీ నేత సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి ప్రత్యేక సమావేశం

స్వర్ణసాగరం – వాకాడు:

వాకాడు మండల పరిధిలోని పూడిరాయిదరువు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నవాబుపేట గ్రామంలో స్థానిక మైనార్టీ సోదరులతో టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఎన్నికల్లో అజిత్ కుమార్ రెడ్డికి మద్దతుగా నిలవాలని, అభివృద్ధి కార్యక్ర మాలకు సహకరించే నాయకుడిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మైనార్టీ సోదరులు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు అందిస్తామని హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం చిన్నతోట, రాయిదరువు, మొనపాలెం, వైట్‌కుప్పం, నిమ్మవానితిప్ప, శ్రీపురం తదితర గ్రామాల్లో అజిత్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో స్థానికులు, యువకులు, మహిళలు, పెద్దలను కలుసు కుంటూ వారి సమస్యలను తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన భరోసా ఇచ్చారు.ప్రచారానికి ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. అజిత్ కుమార్ రెడ్డికి పలు ప్రాంతాల్లో ఘన స్వాగతం పలుకుతూ స్థానికులు తమ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా ఆయనకు లభిస్తున్న ఆదరణతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.సుదీర్ఘ రాజకీయ అనుభవం, స్థానికంగా ప్రజలతో ఉన్న పరిచయాలు, వివిధ వర్గాలతో సత్సంబంధాలు తన విజయానికి తోడ్పడతాయని అజిత్ కుమార్ రెడ్డి అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామానికి చేరుకుని ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకోవడంపై అభ్యర్థి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇంగిలాల వెంకటాద్రి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు బుజ్జి గేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు కోట శ్రీనివాసులు, మామిడి గోవిందయ్య, మాజీ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఓటమిని జీర్ణించుకోలేక కుట్రలు!

రోహ్‌తక్: ఎన్నికల్లో ప్రజా తీర్పును అంగీకరించలేక కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య సంస్థలపై దాడికి దిగుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విమర్శించారు. ఎన్నికల్లో ఓటమితో నిరాశ, నిస్పృహలకు గురైన కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో వంశపారంపర్య రాజకీయాలు కొనసాగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షకులుగా చెప్పుకుంటూనే దాని విలువలను బలహీనపరుస్తున్నారని మండిపడ్డారు. విదేశీ శక్తుల ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. దిల్లీలో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీకి పోటీగా హరియాణాలో బీజేపీ చేపట్టిన 'లోక్‌తంత్ర్ బచావో.. అరాచక్ హటావో' కార్యక్రమంలో నితిన్ నబిన్ పాల్గొన్నారు. రోహ్‌తక్‌లోని ఛోటూరామ్ పాలిటెక్నిక్ మైదానం నుంచి మోడల్ టౌన్‌లోని డి-పార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి, అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కడ?

కాంగ్రెస్ పార్టీ ప్రజల నుంచి తగిన మద్దతు పొందడంలో విఫలమైన ప్రతిసారీ రాజ్యాంగ సంస్థలను నిందిస్తోందని నితిన్ నబిన్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని, ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు వ్యవస్థలను



తప్పుబట్టడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజంగా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే ముందుగా తమ పార్టీలో కొనసాగుతున్న కుటుంబ పాలనను అంతం చేయాలని సూచించారు. రాహుల్ గాంధీ లేదా ఆయన కుటుంబం చెప్పిందే పార్టీ నిర్ణయంగా మారుతోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ నేతలే గతంలో దాని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

చొరబాటుదారులపై కాంగ్రెస్‌కు ప్రేమ!

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిని నితిన్ నబిన్ తప్పుబట్టారు. దేశంలోని కోట్లాది మంది ప్రజల కంటే చొరబాటుదారులపైనే కాంగ్రెస్‌కు ఎక్కువ నమ్మకం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచినప్పుడు ప్రజాస్వామ్యం గెలిచిందని ప్రకటిస్తోందని, ఓడిపోయిన రాష్ట్రాల్లో మాత్రం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందంటూ ప్రచారం చేస్తోందని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలో విజయాలను ప్రజా తీర్పుగా అభివర్ణించిన కాంగ్రెస్.. హరియాణా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఓటములను మాత్రం ప్రశ్నిస్తోందని అన్నారు.

1984 సిక్కుల ఊచకోతపై క్షమాపణ చెప్పాలి

1984లో జరిగిన సిక్కుల ఊచకోతపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు క్షమాపణ చెప్పలేదని నితిన్ నబిన్ విమర్శించారు. అప్పటి హింసాకాండలో ప్రాణాలు కోల్పోయిన సిక్కులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందని అన్నారు. అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చేసిన 'పెద్ద చెట్టు కూలితే భూమి కంపిస్తుంది' అనే వ్యాఖ్యను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గత ఘటనలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు ప్రజాస్వామ్యం పేరుతో నిరసనలు చేపట్టడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.

పట్టాలెక్కేందుకు భారత్ తొలి బుల్లెట్ రైలు సిద్ధం!



న్యూఢిల్లీ: భారత రైల్వే రంగంలో మరో కీలక ముందడుగు పడుతోంది. దేశీయంగా తయారవుతున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలపై పరీక్షలకు సిద్ధం కానుంది. ఈ రైలు తయారీకి సంబంధించిన అరుదైన దృశ్యాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదివారం సోషల్ మీడియాలో విడుదల చేశారు. వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి రైలును ట్రయల్ రన్ కోసం పట్టాలపైకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. రెండు నుంచి నాలుగు నెలల పాటు పరీక్షలు నిర్వహించిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.

స్వదేశీ పరిజ్ఞానంతో తయారీ..

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంలో భాగంగా దేశీయంగా బుల్లెట్ రైలును రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. రైలు తొలి బాడీ ఫ్రేమ్ తయారీ పూర్తయిందని, దానిని పటిష్ఠతను పరీక్షించే స్ట్రీజ్ టెస్ట్ కోసం పంపినట్లు తెలిపారు. పిల్లర్లు, గర్డర్ల నుంచి రైలు తయారీ వరకు స్వదేశీ సాంకేతికతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, కార్మికులకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

వడోదర నుంచి ముంబైకి గంటన్నరలో..

ముంబై--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్‌లో తొలి దశ సేవలు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయాలు గణనీయంగా తగ్గనున్నాయి. వడోదర నుంచి ముంబైకి బుల్లెట్ రైలులో సుమారు గంటన్నరలో చేరుకోవచ్చని రైల్వే మంత్రి వెల్లడించారు. సూరత్--బిలిమోరా మధ్య తొలి విభాగాన్ని వచ్చే ఏడాది ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయి. ఈ కారిడార్ దేశంలో హైస్పీడ్ రైలు ప్రయాణానికి నాంది కానుంది.

ఉత్తర కారిడార్‌కు ఆమోదం..

మరోవైపు ఉత్తర భారతదేశంలోనూ బుల్లెట్ రైలు నెట్‌వర్క్ విస్తరణకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీ నుంచి ఆగ్రా, కాన్పూర్, లక్నో, అయోధ్య, వారణాసి, ప్రయాగ్‌రాజ్, పాట్నా, సిలిగురి మీదుగా గువాహటి వరకు అనుసంధానించే ఉత్తర కారిడార్‌కు ప్రధాని మోదీ ఆమోదం తెలిపినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ కారిడార్ పూర్తయితే ఢిల్లీ--వారణాసి మధ్య ప్రయాణ సమయం సుమారు 3 గంటల 35 నిమిషాలకు తగ్గుతుందని అంచనా.

ప్రతి క్షణం యుద్ధానికి సిద్ధంగా ఉండాలి!



న్యూఢిల్లీ: దేశ భద్రతకు ఏలాంటి ముప్పు ఎదురైనా తక్షణమే స్పందించేలా భారత వాయుసేనను నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని కొత్త వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ స్పష్టం చేశారు. యుద్ధం ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రతి స్క్వాడ్రన్, రాడార్ వ్యవస్థ, వైమానిక రక్షణ విభాగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వైమానిక సిబ్బంది క్షణాల్లో స్పందించే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. భారత వాయుసేన 29వ చీఫ్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయన ఆదివారం భవిష్యత్తు కార్యాచరణను వెల్లడించారు. వాయుసేనను మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దేందుకు నాలుగు ప్రధాన అంశాలతో కూడిన 'వాయు' (ఎఖ్ఖ) ప్రణాళికను ప్రకటించారు.

మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా..

ప్రపంచవ్యాప్తంగా భద్రతా పరిస్థితులు వేగంగా మారుతున్నాయని ఆశుతోష్ దీక్షిత్ పేర్కొన్నారు. డ్రోన్లు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, అంతరిక్ష వ్యవస్థలు, సైబర్ దాడులు, కృత్రిమ మేధ (ఏఐ), ఎలక్ట్రోమాగ్నెటిక్ వ్యవస్థలు యుద్ధ రంగాన్ని కొత్త దిశలోకి తీసుకెళ్తున్నాయని వివరించారు. ఈ పరిణామాలకు అనుగుణంగా వాయుసేన తన సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న యుద్ధ విమానాల సంఖ్యను ప్రభుత్వ నిర్దేశిత స్థాయికి పెంచడం తన ప్రాధాన్య లక్ష్యాల్లో ఒకటని వెల్లడించారు.

స్వదేశీ పరిజ్ఞానానికి పెద్దపీట

వాయుసేనలో ఆత్మనిర్భరతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని కొత్త చీఫ్ తెలిపారు. స్వదేశీ యుద్ధ విమానాలు, సెన్సార్లు, ఆయుధ వ్యవస్థల వినియోగాన్ని పెంచుతామని చెప్పారు. యుద్ధ సమయాల్లో విదేశీ సరఫరాలపై ఆధారపడకుండా దేశీయంగా తయారైన పరికరాలతోనే సమర్థంగా పోరాడే స్థాయికి వాయుసేనను తీసుకెళ్లడం లక్ష్యమన్నారు. బలమైన వైమానిక శక్తి ఉంటే శత్రు దేశాలు దాడులకు పాల్పడకుండా ముందుగానే నిరోధించవచ్చని అభిప్రాయపడ్డారు.

ఏఐ, డ్రోన్లపై ప్రత్యేక దృష్టి

వాయు ప్రణాళికలో భాగంగా యుక్తి, విన్యాత్న ఆలోచనలు, ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు దీక్షిత్ వెల్లడించారు. ఏఐ ఆధారిత కమాండ్ వ్యవస్థలు, నెట్‌వర్క్‌తో అనుసంధానమైన రక్షణ వ్యవస్థలు, డ్రోన్ల దాడులను అడ్డుకునే బహుళస్థాయి రక్షణ ఏర్పాట్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. విమానాల నిర్వహణను వేగవంతం చేయడం, సిబ్బంది భద్రత, అత్యవసర పరిస్థితుల్లోనూ కార్యకలాపాలు కొనసాగించే సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారిస్తామన్నారు. అంతరిక్షానికి సమీపంలోని ప్రాంతాలను భవిష్యత్తులో వైమానిక కార్యకలాపాలకు ఉపయోగించుకునే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.

త్రివిధ దళాల సమన్వయమే కీలకం

భారత సైన్యం, నౌకాదళం, వాయుసేనతోపాటు ఇతర జాతీయ భద్రతా సంస్థలు సమష్టిగా పనిచేయాలని ఆశుతోష్ దీక్షిత్ స్పష్టం చేశారు. యుద్ధ ప్రణాళిక తొలి దశ నుంచే మూడు దళాల మధ్య సమన్వయం ఉండాలని చెప్పారు. అప్పుడే దేశ సైనిక సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోగలమని వివరించారు. జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇచ్చే 'జేఏఐ' లక్ష్యంతో ముందుకు సాగుతామని వెల్లడించారు.

3,300 గంటలకు పైగా విమాన ప్రయాణ అనుభవం

1986 డిసెంబర్ 6న ఫైటర్ పైలట్‌గా వాయుసేనలో చేరిన ఆశుతోష్ దీక్షిత్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. మిరాజ్-2000, మిగ్ రకాలు, జాగ్వార్ వంటి యుద్ధ విమానాలను నడిపిన ఆయనకు 3,300 గంటలకు పైగా విమాన ప్రయాణ అనుభవం ఉంది. జాగ్వార్, మిగ్-27 విమానాల ఆధునికీకరణ ప్రాజెక్టులతోపాటు స్వదేశీ తేజస్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలక ప్రక్రియల్లోనూ భాగస్వాములయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా పనిచేశారు. వాయుసేన చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు వైస్ చీఫ్‌గా వ్యవహరించారు.

తల్లికి సెల్యూట్.. అమరవీరులకు నివాళి

వాయుసేన చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆశుతోష్ దీక్షిత్ నేషనల్ వార్ మెమోరియల్‌ను సందర్శించి అమరవీరులకు నివాళులర్పించారు. తన తల్లి నిర్మలా దీక్షిత్, అత్త కమలా పాండేలకు సెల్యూట్ చేసి గౌరవం చాటుకున్నారు. దేశ ప్రజలు వాయుసేనపై పూర్తి నమ్మకం ఉంచాలని కోరారు. దేశం ఎప్పుడు పిలిచినా స్పందించేందుకు సిద్ధంగా ఉంటామని, మారుతున్న భద్రతా పరిస్థితులకు అనుగుణంగా వాయుసేనను నిరంతరం ఆధునికీకరిస్తామని స్పష్టం చేశారు.

స్వర్ణసాగరం
ప్రాతఃకాల తెలుగు దినపత్రిక

రీపోలింగ్ జరిగితేనే ఓటు వేస్తా

స్వర్ణసాగరం పులివెందుల

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అనుమతించలేదని, ఓటర్లను అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని ఆరోపిస్తూ తాను ఓటు వేయకుండానే వెనుదిరిగారు. పులివెందుల మున్సిపాలిటీలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రీపోలింగ్ జరిగినప్పుడే వచ్చి ఓటు వేస్తానని స్పష్టం చేశారు.

70 కేంద్రాల్లో ఏజెంట్లకు అనుమతి లేదంటూ..

పులివెందుల మున్సిపాలిటీలో మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వైఎస్సార్‌సీపీకి చెందిన ఏజెంట్లను కేవలం పది కేంద్రాల్లోనే అనుమతించారని జగన్ ఆరోపించారు. మిగిలిన 70 కేంద్రాల్లో టీడీపీ కార్యకర్తలు తమ ఏజెంట్లను అడ్డుకుని, వారి అనుమతి పత్రాలను చించివేశారని పేర్కొన్నారు. తెల్లవారుజామునే కొన్ని పోలింగ్ కేంద్రాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను భయపెట్టి వెనక్కి పంపించారని ఆరోపించారు. ఓటరు స్లిప్పులు లాక్కోవడం, ఓట్లు వేయకుండా అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఈ ఆరోపణలకు సంబంధించిన వీడియోలు, సీసీటీవీ ఫుటేజీలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.

ఆర్వో కార్యాలయం ఎదుట బైఠాయింపు

పోలింగ్ కేంద్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై ఫిర్యాదు చేసేందుకు జగన్ పులివెందుల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. అయితే అధికారులు ఆయనను కార్యాలయంలోకి అనుమతించలేదని వైఎస్సార్‌సీపీ వర్గాలు తెలిపాయి. దీంతో కార్యాలయం వెలుపలే ఏజెంట్లు, పార్టీ నాయకులతో కలిసి ఆయన బైఠాయించి నిరసన తెలిపారు. బాధిత ఏజెంట్ల వాదనలు వినాలని, వారి నుంచి వ్యక్తిగతంగా వివరాలు సేకరించాలని రిటర్నింగ్ అధికారిని కోరారు. ఎన్నికల ప్రక్రియలో జరిగినట్లు చెబుతున్న అక్రమాలపై విచారణ జరిపి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

'నేను ఓటు వేయను.. రీపోలింగ్ జరిగినప్పుడే వస్తా'

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జగన్.. ప్రస్తుత పరిస్థితుల్లో ఓటు వేయడం సమంజసం కాదని అన్నారు. "నేను ఓటు వేయను. ఇప్పుడు ఓటు వేస్తే ఎన్నికల ప్రక్రియ అంతా సక్రమంగా జరిగిందనే సంకేతం వెళ్తుంది. ఇక్కడ జరుగుతున్న పరిస్థితులు ప్రజలకు తెలియాలి. రీపోలింగ్ నిర్వహిస్తే తప్పకుండా వచ్చి ఓటు వేస్తా" అని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభావంలో పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని



అన్నారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామని, అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు.

రీపోలింగ్‌కు వినతిపత్రం

పులివెందుల మున్సిపాలిటీలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను రద్దు చేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని జగన్ రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఏజెంట్లను అడ్డుకున్న ఘటనలపై విచారణ జరపాలని, సీసీటీవీ ఫుటేజీలు, పోలింగ్ రికార్డులు భద్రపరచాలని కోరారు. బాధిత ఏజెంట్ల వాంగ్మూలాలు నమోదు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సంఘం ఏమందంటే?

జగన్ రీపోలింగ్ డిమాండ్‌పై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించింది. పులివెందులలో జరిగిన ఘటనలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత ఎన్నికల అధికారుల నుంచి నివేదికలు కోరినట్లు తెలిపింది. క్షేత్రస్థాయి నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన తర్వాతే రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. కేవలం ఆరోపణల ఆధారంగా నిర్ణయం తీసుకోలేమని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

టీడీపీ వర్గాల నుంచి కూడా ఆరోపణలు

పులివెందులలో ఎన్నికల సందర్భంగా వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మరోవైపు వైసీపీ శ్రేణులు ఓటర్లను భయపెట్టాయని, పోలింగ్‌కు ఆటంకం కలిగించాయని టీడీపీ వర్గాలు ఆరోపించాయి. ఈ పరస్పర ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం విచారణ నివేదికలపై ఆసక్తి నెలకొంది. రీపోలింగ్ నిర్వహణపై అధికారిక నిర్ణయం వెలువడాల్సి ఉంది.

హెలికాప్టర్ ల్యాండ్ కాకూడదని 'కూటమి' కుట్ర

పులివెందులలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హెలికాప్టర్ ల్యాండింగ్‌కు చంద్రబాబు సర్కార్ ఆటంకాలు సృష్టించిన సంగతి తెలిసిందే. కూటమి సర్కార్ కుట్రలపై స్పందించిన వైఎస్ జగన్.. పులివెందులలో హెలికాప్టర్ ల్యాండ్ కాకూడదని కుట్ర పన్నారని.. తప్పనిసరి పరిస్థితుల్లో హెలికాప్టర్ ల్యాండ్ అయ్యిందన్నారు. ప్రజలను రక్షించాల్సినవారే భక్షిస్తే ఎలా?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "కళ్లెదుటే గూండాలు కనిపిస్తున్నా పోలీసుల చర్యల్లేవు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్ఈసీ పాటించడం లేదు. బూత్‌ల్లో వీడియో రికార్డింగ్, సీసీ కెమెరాలు లేవు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు. ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నిస్తాం. రీ పోలింగ్ జరపాలని ఆర్వోను కోరతాం. ..యథేచ్ఛగా దొంగ ఓట్లు వేస్తున్నారు. ఎస్పీలు, కలెక్టర్లకు ఫోన్ చేసినా స్పందన లేదు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు?. వచ్చిన ఓటర్లను పోలీసులే వెనక్కి పంపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యమేనా?. పులివెందులలో జరుగుతున్న ఘటనలే ఇందుకు నిదర్శనం" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోలింగ్ ప్రశాంతం

-మొదటిపేజీ తరువాయి

తలెత్తిన సమస్య కారణంగా పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ఎన్నికల సంఘం అక్కడ పోలింగ్ సమయాన్ని పొడిగించింది. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అదనంగా రెండున్నర గంటల సమయం కేటాయించింది. ఈ డివిజన్‌లో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

12 జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

పోలింగ్ సరళిపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సమీక్ష నిర్వహించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాల పరిశీలకులతో పాటు 12 జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించినట్లు వెల్లడించారు. ఈ జిల్లాల్లో ఎక్కువగా రాయలసీమ ప్రాంతానికి చెందినవే ఉన్నాయని చెప్పారు. కొన్ని జిల్లాల నుంచి చిన్నచిన్న ఫిర్యాదులు అందగా, మరికొన్ని జిల్లాల్లో ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు.

ఫిర్యాదులపై నివేదికల ఆధారంగానే చర్యలు

ఎన్నికల సంఘం తటస్థంగా వ్యవహరిస్తోందని పునేఠా స్పష్టం చేశారు. కలెక్టర్లు పంపించే నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజయవాడ 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్ ముద్రణ సమస్యను గుర్తించి అదనపు సమయం ఇచ్చినట్లు చెప్పారు. పోలింగ్ శాతంపై పూర్తి వివరాలు మరుసటి రోజు వెల్లడిస్తామని పేర్కొన్నారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 63.6 శాతం పోలింగ్ నమోదైనట్లు గుర్తుచేశారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత

పోలింగ్ ముగిసిన ప్రాంతాల్లో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత కల్పిస్తామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

పులివెందుల ఘటనపై నివేదిక కోరాం

పులివెందులలో చోటుచేసుకున్న ఘటనలపై ఎస్పీతో మాట్లాడినట్లు పునేఠా తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ నుంచి నివేదికలు అందిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆధారాలు లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోలేమని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే పనిచేస్తుందని పేర్కొన్నారు.

275 ఎఫ్ఐఆర్‌లు నమోదు

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం 275 ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు శాంతిభద్రతల ఐజీ రాజకుమారి వెల్లడించారు. పోలింగ్ రోజున మొత్తం 40 ఘటనలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి, అవసరమైన చోట కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తంగా పనిచేసిందని వివరించారు.

సంయమనమే మన బలం

స్వర్ణసాగరం అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ వేళ కూటమి శ్రేణులు సంయమనం పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రత్యర్థులు రెచ్చగొట్టేలా, కుట్రపూరితంగా వ్యవహరించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం కోల్పోవద్దని స్పష్టం చేశారు. పోలింగ్ సరళి, క్షేత్రస్థాయిలో పరిస్థితులపై కూటమి పార్టీల ముఖ్యనేతలు, కార్యకర్తలతో ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. పోలింగ్ శాతం పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని చంద్రబాబు తెలిపారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో పోలిస్తే ఈసారి ప్రజల్లో మంచి స్ఫూర్తి కనిపిస్తోందన్నారు. కొన్ని మున్సిపాలిటీల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు.

వృద్ధులు, దివ్యాంగులకు సహకరించాలి

వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేసేందుకు అవసరమైన సహకారం అందించాలని కూటమి నేతలకు సీఎం సూచించారు. ఎన్నికల నిబంధనలకు లోబడి ఓటర్లను చైతన్యపరచాలని, పోలింగ్ శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే ఎన్నికల అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. ప్రత్యర్థులు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

రంపం దాడి ఉన్మాదిపై పోలీసుల కాల్పులు



అనంతపురం జిల్లా రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థిని గోపికపై రంపంతో దాడిచేసిన ఉన్మాది హేమంత్‌పై పోలీసుల బృందం కాల్పులు జరిపింది. తీవ్రంగా గాయపడిన నిందితుడిని ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో పోలీసులు అంబులెన్స్‌లో అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తీసుకువచ్చారు. వైద్యులు శస్త్రచికిత్స నిమిత్తం ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. జిల్లా ఎస్పీ జగదీశ్ ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో మాట్లాడారు. నిందితుడి దాడిలో రాప్తాడు సీఐ వెంకటేష్ ఎడమ భుజం కిందిభాగంలో గాయాలయ్యాయి. ఇదే క్రమంలో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ కింద పడిపోవడంతో శరీరంపై పలుచోట్ల గీసుకుపోయింది. చికిత్స పొందుతున్న రాప్తాడు సీఐని ఎస్పీ జగదీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో కాల్పుల వివరాలు వెల్లడించారు. 'విద్యార్థినులు గోపిక, లక్ష్మిపై దాడిచేసి తప్పించుకుపోయిన హేమంత్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటుచేశాం. నిందితుడు ఆత్మకూరు అడవిలో ఉన్నట్లు ఆదివారం సమాచారం అందడంతో పోలీసుల బృందం అక్కడికి వెళ్లింది. పొదల్లో దాక్కున్న నిందితుడిని పోలీసులు పట్టుకునే క్రమంలో ఇనుప ముక్కతో రాప్తాడు సీఐ వెంకటేష్‌పై దాడికి యత్నించాడు. లొంగిపోవాలని హెచ్చరిస్తూ పోలీసులు మొదట గాల్లో కాల్పులు జరిపారు. అయినా ఎదురుదాడి చేయడంతో హేమంత్ కాళ్లపై కాల్చారు. రెండు మోకాళ్ల కిందిభాగంలో ఆరు బుల్లెట్లు దూసుకెళ్లాయి. నిందితుడి దాడిలో గాయపడిన సీఐ ఆరోగ్యపరిస్థితి ఫర్వాలేదు. నిందితుడి పరిస్థితి విషమంగా ఉంది' అని ఎస్పీ తెలిపారు.

ఊరటనిచ్చిందన్న స్థానికులు:

హేమంత్‌పై పోలీసులు ఆదివారం కాల్పులు జరిపిన ఘటనపై బాలిక స్వగ్రామమైన అయ్యవారిపల్లిలో స్థానికులు స్పందించారు. పోలీసులు వెంటనే స్పందించి కఠినచర్యలు తీసుకోవడం ఊరటనిచ్చిందన్నారు. బాలికకు న్యాయం జరగాలని, విద్యార్థినుల భద్రతకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

ముంచుకొస్తున్న మురసు

స్వర్ణసాగరం అమరావతి/విశాఖపట్నం

రాష్ట్రాన్ని మరో తుఫాన్ ముప్పు వెంటాడుతోంది. అర్నబ్ తుఫాన్ దెబ్బ నుంచి కోలుకోకముందే 'మురసు' తుఫాన్ ముంచుకొచ్చింది. ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో గల వాయుగుండం శనివారం అర్ధరాత్రి తరువాత తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది ఆదివారం ఉదయానికి తుఫాన్‌గా బలపడింది. ఆ తరువాత నైరుతి, దానికి ఆనుకుని పశ్చిమ వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. ఆదివారం రాత్రికి చెన్నైకి 420, నెల్లూరుకు 490 కి.మీ. తూర్పు ఆగ్నేయంగా, ఒంగోలుకు ఆగ్నేయంగా 530 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి సోమవారం ఉదయానికి తీవ్ర తుఫాన్‌గా బలపడనుంది. అనంతరం వాయవ్యంగా దిశ మార్చుకుని దక్షిణ కోస్తాకు సమీపంగా వచ్చి సోమవారం అర్ధరాత్రి తరువాత మంగళవారం తెల్లవారుజాములోగా నెల్లూరు, మచిలీపట్నం మధ్య ఒంగోలుకు సమీపంలో తీరం దాటనుంది. తుఫాన్ తీరం దాటే కేంద్రం మాత్రం శనివారం నాటి అంచనాలకు భిన్నంగా ఒంగోలుకు సమీపానికి మారినట్లు ఆదివారం రాత్రిభారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆదివారం రాత్రి ప్రకటించింది.

ఈ నేపథ్యంలో కోస్తా, దానికి ఆనుకుని ఉత్తర తమిళనాడు ప్రాంతానికి రెడ్ అలర్ట్ ప్రకటించింది. తుఫాన్ ప్రభావంతో ఆదివారం కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడా భారీవర్షాలు కురిశాయి. సోమవారం కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడా కుంభవృష్టి, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, కాకినాడ, అన్నమయ్య, కడప, నంద్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి. ఈనెల మూడో తేదీన అల్లూరి సీతారామరాజు, కోనసీమ, ఎన్టీఆర్ జిల్లాల్లో కుంభవృష్టి, విజయనగరం, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో అతిభారీగా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కడప, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం నుంచి తీరం వెంబడి 100 నుంచి 110, అప్పుడప్పుడు 120 కి.మీ. వేగంతో పెనుగాలులు వీస్తాయని తుఫాన్ హెచ్చరిక కేంద్రం తెలిపింది.



మత్స్యకారులు ఈ నెల నాలుగో తేదీ వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. కోస్తాలోని ప్రధాన ఓడరేవుల్లో ఒకటో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. కాగా, మురసు ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు పంట ఉత్పత్తుల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

'మురసు' అంటే..

ఒక్కో తుఫాన్‌కు ఒక్కో దేశం పేరు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుత తుఫాన్‌కు భారత్ 'మురసు' అనే పేరు పెట్టింది. తమిళంలో మురసు అంటే 'పెద్ద ఢంకా' అని అర్థం. ప్రాచీన కాలంలో ఏదైనా విపత్తు లేదా ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడానికి, ముఖ్యమైన ప్రకటనలు, హెచ్చరికలు, యుద్ధ సమాచారాన్ని వేగంగా చేరవేయడానికి ఢంకా/ డప్పు మోగించేవారు. ఇందులో వీర మురసు, న్యాయ మురసు, త్యాగ మురసు అనే మూడు రకాలు ఉండేవని చెబుతారు. వీర మురసును విజయం/ ఓటమిని సూచించడానికి, యోధులను సమీకరించడానికి యుద్ధాల సమయంలో (యుద్ధ భేరి) మోగించేవారు. అలాగే న్యాయ మురసును న్యాయానికి సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలు ప్రకటించడానికి ఉపయోగించేవారు. త్యాగ మురసును సహాయాన్ని, దాతృత్వాన్ని అందించే సమయంలో గౌరవప్రదంగా ధ్వనింపజేసేవారు.

'మనమిత్ర' ఉపయోగించుకోండి

తుఫాన్ వల్ల ఏదైనా సమస్య ఎదురైతే 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. వాట్సాప్ నం. 9552300009 ద్వారా అధికారులకు సమాచారం ఇస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అత్యవసర సహాయం, సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని 112, 1070, 18004250101 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని కోరారు. తుఫాన్ సహాయక చర్యల కోసం ఆయా జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, 7 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయని వివరించారు.

రెండురోజులు జాగ్రత్త: హోంమంత్రి

అర్నబ్ తరహాలో మురసు తుఫాన్‌ను కూడా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సోమ, మంగళవారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెస్క్యూ టీమ్‌లకు ప్రజలు సహకరించాలని కోరారు.

swarna sagaram_Swarna sagaram.qxd 11/1/2026 9:52 PM Page 1

తల్లంపాడులో టీడీపీ ఎన్నికల ప్రచార హోరు!

నందిపాటి భాస్కర్‌కు మద్దతుగా కదిలిన పసుపు దళం

"సైకిల్ గుర్తుకే మన ఓటు" అంటూ నినాదాలు.. గ్రామంలో విస్తృతంగా ప్రచారం

దొరవారిసత్రం స్వర్ణ సాగరం, నవంబర్ 01:

దొరవారిసత్రం మండలం తల్లంపాడు సెగ్మెంట్‌లో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. తల్లంపాడు సెగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి నందిపాటి భాస్కర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పసుపు కండువాలు ధరించి పార్టీ శ్రేణులు గ్రామంలో పర్యటిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు .ప్రచారంలో భాగంగా అభ్యర్థి నందిపాటి భాస్కర్ స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుంటూ అభివాదం చేస్తూ మద్దతు కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు "సైకిల్ గుర్తుకే మన ఓటు.. నందిపాటి భాస్కర్‌కు మన మద్దతు" అంటూ నినాదాలు చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు.గ్రామంలోని ప్రధాన





వీధులు, నివాస ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు బృందాలుగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి వెంట యువకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజలను కలుసుకున్నారు. పసుపు కండువాలతో నాయకులు, కార్యకర్తలు ఒకేచోట చేరి ప్రచారం నిర్వహించడంతో గ్రామంలో ఎన్నికల సందడి కనిపించింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తల్లంపాడు సెగ్మెంట్ అభివృద్ధి, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అంశాలుగా ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మాట్లాడుతున్నామని, అభ్యర్థి నందిపాటి భాస్కర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.మరోవైపు "సైకిల్ గుర్తుకే మన ఓటు" అనే నినాదంతో టీడీపీ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల గుర్తును వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. తల్లంపాడు సెగ్మెంట్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ఊపందుకోవడంతో స్థానికంగా రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారింది.

సైకిల్ గుర్తుకి ఓటెయ్యండి అభివృద్ధికి సహకరించండి

ప్రజల ఆశీర్వాదం నాకుంది జ్ఞాన సంధ్యారాణి

ఐరాల,స్వర్ణ సాగరం నవంబర్1 :

ఐరాల మండలం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగం వాండ్లపల్లి సెగ్మెంట్ అభ్యర్థి జ్ఞాన సంధ్యారాణి ప్రజల ముందుకు. ఇప్పుడు ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగంలో అడుగుపెట్టారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని తెలియజేస్తున్నారు. అలాగే కూటమి జెడ్పిటిసి జనసేన అభ్యర్థి మహేష్ స్వేరో గ్లాస్ గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లను వేయాలని కోరుతున్నాను.ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి జ్ఞాన సంధ్యారాణి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామాల్లో ప్రచారానికి వెళితే



ప్రజలు అడుగడుగున బ్రహ్మ రథం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలతో మాట్లాడుతూ మీకు సేవ చేసే అవకాశం నాకు కల్పించండి అని ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం 44 బొమ్మసముద్రం



సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి యన్ దేవాజి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, జ్ఞాన, వీరభద్ర, మరియు మరియు పూతలపట్టు నియోజకవర్గం కూటమి నాయకులు, తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాకు ఒక అవకాశం కల్పించండి స్వాతి భార్గవ్ రెడ్డి

గ్రామాల్లో అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు





ఐరాల,స్వర్ణ సాగరం నవంబర్ :1

ఐరాల మండలం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మొరంపల్లి సెగ్మెంట్ అభ్యర్థి స్వాతి భార్గవ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన తెలియజేస్తున్నారు. మొరంపల్లి, పాతపాలెం ఒంట్రీరి పల్లి, గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగించారు,


ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి స్వాతి భార్గవ్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో ప్రజలు ప్రచారానికి వెళితే అడుగడుగున బ్రహ్మ రథం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలతో మాట్లాడుతూ మీకు సేవ చేసే అవకాశం నాకు కల్పించండి అని ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి.

అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు.

అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్.

స్వర్ణసాగరం మహబూబాబాద్ నవంబర్ 01



రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపులు, అలాగే వివిధ రకాల బియ్యం ప్రైవేటు దుకాణదారుల ద్వారా విక్రయాలు నిబంధనల ప్రకారం ధరలు నిర్వహించడం జరిగిందని, ఆట్టి ధరలను విస్మరించి అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వివిధ రకాల బియ్యం ప్రైవేటు షాపుల ద్వారా అమ్మే నిబంధనలో ప్రభుత్వ సూచనలు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట విక్రయాల ధరలు

తెలంగాణ బిపిటి బియ్యం కిలో 66,

తెలంగాణ సోనా బియ్యం కిలో 74,

తెలంగాణ శ్రీరామ గోల్డ్ బియ్యం 79.గా నిర్ణయించడం జరిగిందని, రైస్ మిల్లర్లు, రైస్ టెండర్స్ దారులు, హోల్ సేల్ డిపో నిర్వాహకులు, రిటైలర్లు, నిర్ణయించిన గరిష్టదరకు మించకుండా బియ్యం విక్రయించాలని సూచించారు, వినియోగదారుల నుండి నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు,ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను విక్రయాల కేంద్రాల వద్ద బ్యానర్ రూపంలో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్ కోరారు.

ఈదూరులో "నువ్వా" నేనా"

ఇరు పార్టీలలో స్థానిక రాజకీయ "ఉద్దండులు"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం నవంబర్ 1

మండలంలోని ఈదూరుస్థానిక ఎంపీటీసీ ఎన్నికలు ఇటు టిడిపి వైకాపా మధ్య నువ్వా నేనాఅన్నట్లు ప్రచారాలు నిర్వహిస్తున్నారు.ఈదూరుఎంపీటీసీ స్థానం టీసీ కేటగిరీకి కేటాయించడంతో టిడిపి నుంచి వెంపులూరు మనోహర్ అదే విధంగా వైకాపా నుంచి ఉప్పల పరమేశ్ పోటీలో ఉన్నారు.మొదటినుంచి రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం కావడంవిద్యావంతులుఉండడం ఆయా ఎన్నికలను ప్రతిష్టగా తీసుకొనిఎన్నికల వేడి రగిలించడంలో దిట్టలు.గతంలో చింతం రెడ్డి వెంకు రెడ్డిపొలం రెడ్డి ఈశ్వర్ రెడ్డి అదేవిధంగా టంగుటూరు శ్రీనివాసులు రెడ్డిఆ తర్వాత ఎంపీపీగా పనిచేసిన టంగుటూరు శ్రీనివాసుల రెడ్డి ప్రస్తుతం వైకాపాలోకీలకంగా





పనిచేస్తూ ప్రతి ఎన్నికను ప్రతిష్టగా తీసుకొనిపోయే టంగుటూరు పద్మనాభ రెడ్డిముఖ్యులుప్రతి గ్రామస్థాయి ఎన్నికలలో తమ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నాలు చేయడం వీరికి కుటుంబ పరంగా వచ్చిందని చెప్పవచ్చు.స్థానిక తెలుగుదేశం నేతకోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులుఆంగ్ల భాషలో అనర్ఘళ వాక్చాతుర్యంతో పాటు టిడిపిలో క్రమశిక్షణ కలిగినరాపర్ల ప్రసాద్ నాయుడు (బాబునాయుడు)ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవడంలో తలమునకలై ఉన్నారు. ఈ స్థానం గెలుచుకొని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తన శక్తిని నిరూపించాలన్న తపనలో బాబు నాయుడు ఉండగా మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డికి విశ్వాసపాత్రులు పద్మనాభరెడ్డితమ అభ్యర్థిని ఎట్టకేలకుగెలిపించాలన్న గట్టి నిర్ణయంతో ముందుకు పోతున్నారు.ఈ గ్రామంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిమాజీ మంత్రి కాకాణి 'ఎన్నికల ప్రచారం నిర్వహించారు

RNI : APTEL/26/A2367
OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వరసాగరం
తిరుపతి
తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

అనారోగ్యంతో బాధపడుతున్న రేపాకుల కృష్ణకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



స్వర్ణ సాగరం డోర్నకల్ నవంబర్ 01

అనారోగ్యంతో బాధపడుతున్న రేపాకుల కృష్ణను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ పరామర్శించారు. డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన రేపాకుల కృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ ఆదివారం ములకలపల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారి వెంట కురవి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట లాలయ్య, నంజాల మధు, సీహెచ్ ఆంజనేయులు, తోడేటి వెంకటేశ్వర్లు, సిరికొండ బాబు, తురక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందస్వామి. ఏ ఎస్ ఐ పదవీ విరమణ

కార్యక్రమంలో పలువురు ప్రముఖులు

ఐరాల స్వర్ణ సాగరం నవంబర్: 1



పోలీస్ శాఖ లో చేరినప్పటి నుండి వివిధ ర్యాంకులలో,మంచి సర్వీస్ రికార్డ్ తో,ఉద్యోగోన్నతి పొందుతూ, ఉద్యోగ విరమణ చేయునంత వరకు, ఉద్యోగ రీత్యా తమ కుటుంబ సభ్యుల తో గడిపే సమయం కన్నా, మరింత ఎక్కువ సమయం ప్రజలతో గడుపుతూ వారితో మమేకమై, వారికి సేవ చేసుకున్నారు , మీ ఆరోగ్యాలను, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను సహితం పక్కన పెట్టి, ప్రజలతో సన్నిహితం గా ఉంటూ,వారి ధన, మాన, ప్రాణ రక్షణే ధ్యేయంగా అంకిత భావం తో విధులు నిర్వహించారు. విధినిర్వహణ లో ఎలాంటి తప్పులు జరగనీయకుండా, సక్రమంగా,విధులు నిర్వహించి, విజయగర్వంతో సంతోషం గా ఉద్యోగ విరమణచేసారు,బాగా మీ ఆరోగ్యాలను, మిమ్ములను మీరు చూసుకుంటూ, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను కాపాడుకుంటూ, వారితో ఎక్కువ సమయం గడుపుతూ, వారి సంతోషాలే మన సంతోషాలు గా భావిస్తూ, దైవారాధన చేసుకుంటూ ప్రశాంతం గా గడపాలని తోటి సిబ్బంది కోరుకున్నారు.

ఎంపీటీసీ అభ్యర్థి ఉదయ్ ను గెలిపించండి

జనసేన నేత బొబ్బేపల్లి





వెంకటాచలం స్వర్ణ సాగరం నవంబర్ 1

సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలం బిట్టు 2 ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండెపాక ఉదయ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రెండున్నర సంవత్సరాలలో జరిగిన సంక్షేమం అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ ప్రచారంలో తిరుపతి పార్లమెంటరీ ప్రతినిధి పెనుబాక ప్రసాద్ జాకీర్ ఖాదర్ వల్లి శివరాత్రి సందీప్ పవన్ స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

కాళంజేరి గ్రామంలో ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి -- ఏఎంసీ చైర్మన్ ఎస్.జాన్సన్



స్వర్ణ సాగరం -- నాగలాపురం, నవంబర్ 1:

నాగలాపురం మండలం కాళంజేరి గ్రామంలో ఆదివారం ఉదయం గ్లోబల్ ట్రీ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ఎస్.జాన్సన్ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఎస్. జాన్సన్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఆయన సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలన,రైతులకు మరియు సామాన్య ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు.సమాజ హితం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గ్లోబల్ ట్రీ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మొక్కల నాటే కార్యక్రమం గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించేందుకు దోహదపడింది

swarna sagaram_Swarna sagaram.qxd 11/1/2026 9:53 PM Page 2

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎంను గెలిపించండి

- సీపీఎం అభ్యర్థి విస్తృత ప్రచారం

స్వర్ణసాగరం -ఏర్పేడు:

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఎం నాయకులు ఓటర్లను కోరారు. పాత వీరాపురం సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి చల్లా సరళ ఆదివారం మాధవమాల పంచాయతీ పరిధిలోని మాధవమాల, గుండ్రాలమిట్ట, సుందు, బీసీ కాలనీలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదలు, కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు సీపీఎం నిరంతరం పోరాడుతుందని



ఓటర్లకు వివరించారు. ఎన్నికల్లో సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని చల్లా సరళ ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడే ప్రజాప్రతినిధులు అవసరమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకుల వల్లే గ్రామాల అభివృద్ధికి బాటలు పడతాయని అన్నారు. మండల సర్వసభ్య సమావేశాల్లో గ్రామీణ ప్రజల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు, ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకగా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి నిలుస్తారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులను నిలదీస్తూ, ప్రజల పక్షాన పోరాడే వామపక్ష అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజల గొంతుకకు మరింత బలం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగయ్య, కరీముల్లా, వెంకటేశ్వరరావు, రాంబాబు, నాగరాజు, వెంకటాద్రితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

పోలిరెడ్డిపాలెం, అక్కరపాకులో కూటమి ఎన్నికల ప్రచార జోరు!

గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్న అభ్యర్థులు

జెడ్పీటీసీ అభ్యర్థి వేమసాని సుభాషిణి, ఎంపీటీసీ అభ్యర్థి బద్ది దాక్షాయణికి మద్దతుగా ప్రచారం

దొరవారిసత్రం,స్వర్ణ సాగరం,నవంబర్ 01:

దొరవారిసత్రం మండలంలోని పోలిరెడ్డిపాలెం, అక్కరపాకు గ్రామ పంచాయతీల పరిధిలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈ ప్రచార కార్యక్రమంలో అభ్యర్థులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొంటున్నారు.కూటమి బలపరిచిన జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి వేమసాని సుభాషిణి, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి బద్ది దాక్షాయణి ప్రచారంలో పాల్గొంటూ తమకు



మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. గ్రామాల్లో టీడీపీ జెండాలు రెపరెపలాడుతుండగా, కార్యకర్తలు సైకిల్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ పోలిరెడ్డిపాలెం, అక్కరపాకు గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా



కృషి చేస్తామని పేర్కొంటున్నారు. ప్రచారంలో భాగంగా సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కూటమి నాయకులు, కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రెండు గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రచారం గ్రామీణ రాజకీయ వాతావరణాన్ని సందడిగా మార్చింది. అభ్యర్థులతో పాటు స్థానిక నాయకులు, మహిళలు, యువకులు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ కూటమి అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

ప్రశాంతంగా కార్పొరేషన్ ఎన్నికలు ప్రాథమిక హక్కు "ఓటు హక్కు" ఎమ్మెల్యే సోమిరెడ్డి





నెల్లూరు స్వర్ణ సాగరం నవంబర్ 1

ఓటు హక్కు ప్రాథమిక హక్కు అని దీనిని సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం నాలుగవ డివిజన్లో ఓటు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమిపాలన లో ఎన్నికలు ప్రశాంతంగా జరగడం ప్రజాస్వామ్యానికి ప్రతిబింబ మన్నారు గతంలో వైకాపా పాలన అరాచకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు

ఐరాల మండలంలో ముందడుగులో కూటమి అభ్యర్థులు

ఎంపీటీసీ అభ్యర్థి హేమలతకు సైకిల్ గుర్తుపై, జడ్పీటీసీ అభ్యర్థి మహేష్‌కు గాజు గ్లాసు గుర్తు





కాణిపాకం , స్వర్ణ సాగరం నవంబర్ :1

కాణిపాకం ఐరాల మండలంలో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కాణిపాకం సెగ్మెంట్ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి హేమలతను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అలాగే ఐరాల జడ్పీటీసీ అభ్యర్థి మహేష్‌ను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు ఓటర్లకు పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుసుకున్న కూటమి నాయకులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని నాయకులు తెలిపారు.కూటమి అభ్యర్థులైన ఎంపీటీసీ హేమలతకు సైకిల్ గుర్తుపై, జడ్పీటీసీ మహేష్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

బంగారుపాళ్యం లో దసరా సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన టీమ్ లకు బహుమతులు పంపిణి





బంగారుపాళ్యం,స్వర్ణసాగరం, నవంబర్ 1

బంగారుపాళ్యం మండల కేంద్రంలో దసరా, దీపావళి పండగ సందర్భంగా ఆర్గనైజర్స్ ప్రభు,బాజ్జి, బాష ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ఆదివారం తగ్గువారిపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ 2 సభ్యులుగా పొడిచేయుచున్న నవీన్ జాకిర్ హుసేన్ ఆధ్వర్యంలో లోక బ్రదర్స్ లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడు లు అందించిన మొదటి బహుమతిని 13,000 వేల రుపాయాలను ను మొదటి బహుమతి పొందిన తగ్గువారిపల్లి బాబు,వంశీ టీమ్ కు తగ్గువారిపల్లి జాకిర్, ఎంపీటీసీ 2 కు పోటీ చేస్తున్న నవీన్ లు అందించారు, రెండవ బహుమతి గెలుపొందిన ప్రభు టీమ్ కు 7 వేల రూపాయలు కేర్ క్లినిక్ మెడికల్ షాప్ యజమాని పవన్ అందించగా మూడవ బహుమతి గెలుపొందిన బంగారుపాళ్యం టీమ్ కు మూడు వేల రూపాయలు గుణ అందించారు అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన టీమ్ లకు కప్పులను అందించారు ఈ సందర్భంగా దేవా మాట్లాడుతూ దసరా సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ప్రభు బాజ్జి భాషలకు అభినందనలు తెలుపుతూ ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లో ప్రతి పండక్కు నిర్వహించాలని కోరారు మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ క్రికెట్ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రికెట్ టీం లో సభ్యులకు ఎటువంటి ఘర్షణ లేకుండా అన్నదమ్ముల ఆడుకోవడం సంతోషకరమని ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లో అనేక జరిపించాలని కోరారు,తగ్గువారిపల్లి ఎంపీటీసీ 2 వ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ మాట్లాడుతూ అన్నదమ్ముల క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని బహుమతులు అందుకోవడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం కిరణ్,దేవా,పాండు, నవీన్,బంగారుపాళ్యం యూత్, క్రికెట్ టీమ్ సభ్యులు, పాల్గొన్నారు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి అఖిలావతి (బిటెక్) ఇంటింటి ప్రచారం



బంగారుపాలెం,స్వర్ణసాగరం,నవంబర్ 1

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని బోడబండ్ల సెగ్మెంట్ పరిధిలోని కాటప్ప గారిపల్లి పంచాయతీలోని దిగువ ఎద్దులవారిపల్లెలో ఆదివారం వైయస్సార్సీపి ఎంపీటీసీ అభ్యర్థి అఖిలావతి (బిటెక్) ఇంటింటి ప్రచారాన్ని తన అభ్యర్థులతో ఓటర్ల దగ్గరకు వెళ్లి ఐదవ తేదీ గురువారం జరగబోవు స్థానిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తాను చదువుకున్నప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అఖిలావతి తెలిపారు.తన మామగారైన సాంబయ్య గతంలో ఎంపీటీసీ అభ్యర్థి గా ఎన్నుకున్నారని తనను ఎంపీటీసీ అభ్యర్థి గా గెలిపిస్తే బోడబండ్ల, కాటాప్పగారిపల్లె, ఎద్దులవారిపల్లె గ్రామాలను అభివృద్ధి చేసి చూపెడతామని అఖిలావతి తెలిపారు

జడ్పీటీసీగా గంగారి సుజాతను గెలిపించుకుందామన్న బియ్యపు పవిత్రారెడ్డి

కూటమి మోసాలపై తిరగబడదాం ఫ్యాన్ గుర్తుకే ఓటేద్దాం





రేణిగుంట స్వర్ణ సాగరం నవంబర్ 01

చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి ధ్వజమెత్తారు. రేణిగుంట జడ్పీటీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగారి సుజాతకు మద్దతుగా ఆదివారం పట్టణంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి వీధివీధినా పర్యటించిన ఆమెకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా బియ్యపు పవిత్రారెడ్డి మాట్లాడుతూ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు నేరుగా ఇంటి గడపకే చేరాయని గుర్తుచేశారు. కుల, మత, రాజకీయ వివక్ష లేకుండా ప్రతి పేదవాడి కళ్లల్లో జగనన్న వెలుగులు నింపారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా ఎత్తేస్తూ పేదల పొట్ట కొడుతోందని మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అన్యాయాలను ఎదిరించాలన్నా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే గొంతును గెలిపించాలన్నా రేణిగుంటలో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 5న జరగనున్న జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలందరూ ఏకమై ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, మన అభ్యర్థి గంగారి సుజాతను అఖండ మెజారిటీ తో గెలిపించాలని బియ్యపు పవిత్ర రెడ్డి పిలుపునిచ్చారు.

ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీల గురి !

బరిలోకి బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ.. తెరపైకి డాక్టర్ వివేక్ పేరు !

డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడికి వివిధ పార్టీల నుంచి ఆహ్వానాలు? బెంగళూరు వేదికగా రాజకీయ మంతనాలు ?



డోర్నకల్ స్వర్ణసాగరం నవంబర్ 01

ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల రాజకీయాల్లో అప్పుడే వేడి మొదలైంది. ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తో పాటు ఇతర ప్రాంతీయ, జాతీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నిలబెట్టేందుకు ప్రజల్లో మంచి గుర్తింపు, పట్టభద్రుల్లో ఆదరణ, రాజకీయంగా పోరాడే సత్తా ఉన్న బలమైన అభ్యర్థుల కోసం పార్టీలు అన్వేషణ సాగిస్తున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.ఇదే క్రమంలో డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ పేరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపుతోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ముఖ్యులు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం జోరందుకుంది. ముఖ్యంగా బెంగళూరు వేదికగా కొన్ని పార్టీల ప్రతినిధులు ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి రావాలని కోరుతూ చర్చలు జరుపుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందించే తీరు, యువతలో ఉన్న పరిచయాలు, విద్యార్థి ఉద్యమ నేపథ్యం.. ఇవన్నీ డాక్టర్ వివేక్ పేరును ఎమ్మెల్సీ అభ్యర్థిత్వ చర్చల్లోకి తీసుకొచ్చాయా? లేక ఆయన రాజకీయ ప్రవేశానికి తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.అయితే డాక్టర్ వివేక్ ఏదైనా రాజకీయ పార్టీలో చేరుతారా? ఏదైనా పార్టీ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తారా? లేక స్వతంత్రంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తారా? అనే ప్రశ్నలు ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల్లో చర్చకు దారితీస్తున్నాయి.మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు కూడా గెలుపు గుర్రాల వేటలో ఉండటంతో డాక్టర్ వివేక్ పేరు తెరపైకి రావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంతకీ డాక్టర్ వివేక్ రాజకీయ అరంగేట్రం చేయబోతున్నారా? ఏదైనా పార్టీ కండువా కప్పుకోబోతున్నారా? పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలవబోతున్నారా? లేక ఇవన్నీ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చలకే పరిమితం కానున్నాయా ?

ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే మరికొంతకాలం వేచి చూడాల్సిందే!

"సంక్షేమం" అభివృద్ధి" చూడండి "జడ్పిటిసి" "ఎంపీటీసీలను" గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో టిడిపి అధ్యక్షులు "కొణతం"

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం నవంబర్ 1

టిడిపి సంక్షేమ అభివృద్ధి కూటమిపాలన చూచి జడ్పిటిసి జానా రజినిఇస్కపాలెం అభ్యర్థి ఇంగిలాల నిర్మలమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘు బాబు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలం ఇస్కపాలెంప్రాదేశిక అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంగిలాల నిర్మలమ్మప్రచారం లో భాగంగా ఆదివారం స్థానిక టిడిపి నేతలుఎన్నికల ప్రచారం నిర్వహించారు.టిడిపి మండల అధ్యక్షులు కోణతం రఘు బాబు మాట్లాడుతూజిల్లా పరిషత్తులోమండల వాణి వినిపించేందుకుజానా రజనిఅదే విధంగా ఇస్కపాలెంప్రజావాణి వినిపించేందుకు నిర్మలమ్మను



గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత గుర్తు చేశారు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం గురించి కూలంకషంగా వివరించారుఈ ప్రచారంలో టిడిపిరాష్ట్ర



కార్యదర్శి బొమ్మి సురేంద్రజాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్‌సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసులుఇంగిలాల పెంచలయ్యమాజీ సర్పంచ్ ఇంగిలాల చైతన్య కుమార్ విశ్వేశ్వర్‌టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

swarna sagaram_Swarna sagaram.qxd 11/1/2026 9:53 PM Page 3

టిడిపి మాయమాటలను నమ్మే పరిస్థితిలో ఓటర్లు లేరు

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత.. కాకాణి పూజిత

మనుబోలు స్వర్ణ సాగరం

టిడిపి నాయకులు చెప్పే మాయమాటలను నమ్మే పరిస్థితిలో ఓటర్లు లేరని రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత అన్నారు. మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలో వైసీపీ బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి గుండాల వజ్రమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి గుర్రం ప్రభాకర్‌కు మద్దతుగా ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కాకాణి పూజితమ్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని అన్ని చోట్లా ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజల మద్దతు లేకపోయినా అధికార బలంతో ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్నారని ఆరోపించారు. టిడిపి నాయకులు గుండెల



మీద చేతులు వేసుకుని చెప్పాలని, ఎక్కడైనా ఒక్కరైనా స్వచ్ఛందంగా ఓటు వేసి టిడిపి నాయకులను గెలిపించారా అని ప్రశ్నించారు.గ్రామాల్లో టిడిపికి ప్రజల నుంచి స్పందన కరువైందని, ఎన్నికల ప్రచారానికి వెళ్లినా ప్రజలు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రజల ఆదరణ లేకపోవడాన్ని గుర్తించి ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు.వైసీపీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, ప్రజలు స్వచ్ఛందంగా వైసీపీ వైపు మొగ్గు చూపుతున్నారని పూజితమ్మ పేర్కొన్నారు. అందుకు నిదర్శనంగా ముద్దమూడి గ్రామం నుంచి 50 కుటుంబాలు వైసీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన కుటుంబాలకు వైసీపీ కండువాలు కప్పి ఆమె సాదరంగా ఆహ్వానించారు. వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆమె ఓటర్లను కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వైసీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుర్రం ప్రభాకర్, గుండాల వజ్రమ్మ, చందులూరు శ్రీనివాసులు, కరిముల్లా, మదన్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

"లక్ష్మిని" గెలిపించండి

కోవెరపాలెం పాపిరెడ్డిపాలెం ఇస్కపాలెం "ప్రగతి"చూడండి ప్రచారంలో "తలమంచి"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం నవంబర్ 1

మండలంలోని ఇస్కపాలెం ఎంపీటీసీగావైకాపా నుంచి పోటీ చేస్తున్నతిరువళ్ళూరులక్ష్మిని గెలిపించి ఈ పరిధిలోని కోవెరపాలెంప్రగతిని చూడాలని స్థానిక మాజీ సర్పంచ్ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మాజీముఖ్యమంత్రి పవైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి లను ఆరాధించేతలమంచి సురేంద్రబాబుస్థానిక గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం తన స్వగ్రామంలో ప్రచారం నిర్వహించారు.గత ఐదు సంవత్సరాలవైసీపీ పాలనలో గ్రామంలో జరిగిన సంక్షేమ



అభివృద్ధి రైతులకు పొలాలకు రహదారి గృహ నిర్మాణాలు అందరికీ అవసరమైన పలు సమస్యలు పరిష్కరం చడం లోచేసిన కృషిని వివరించారు.కూటమిపాలన ద్వారా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.మండలంలో 14 ఎంపీటీసీలు జడ్పిటిసిలు సాధిస్తామన్నధీమా వ్యక్తపరిచారు.ఈ ప్రచారంలో



అభ్యర్థి లక్ష్మితో పాటు వైకాపా నేతలు తిరువళ్ళూరుఈశ్వరయ్య గంగపట్నం భాస్కర్ నక్క మనోహర్ కుడుముల మల్లికార్జున మన్నం చిన్నపుట్టయ్య జాలాది వినయ్ వైకాపా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారుకల్లూరు సెగ్మెంట్‌లో కూటమి అభ్యర్థి జోరుగా ప్రచారం!

గోను జకరయ్యకు మద్దతుగా శ్రీధనమల్లి పంచాయతీలో ఇంటింటి ప్రచారం

భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కూటమి నాయకుల విజ్ఞప్తి



దొరవారిసత్రం,స్వర్ణసాగరం,నవంబర్ 01:

దొరవారిసత్రం మండలంలోని కల్లూరు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో కూటమి ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కల్లూరు ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోను జకరయ్య విజయమే లక్ష్యంగా ఆదివారం శ్రీధనమల్లి పంచాయతీలో కూటమి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.దొరవారిసత్రం మండల టీడీపీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థి గోను జకరయ్యకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.కల్లూరు సెగ్మెంట్ అభివృద్ధికి గోను జకరయ్యకు అవకాశం కల్పించాలని, ఎన్నికల్లో ఆయనకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో టీడీపీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు సాగడంతో శ్రీధనమల్లి పంచాయతీలో ఎన్నికల సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ పురుషోత్తం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరై ఎంపీటీసీ ప్రచారంలో జోరు పెంచిన వైఎస్ఆర్ సీపీ





స్వర్ణ సాగరం కె వి బి పురం:

కె వి బి పురం మండలంలోని అరే సబ్మిట్ లోఅరై ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె. ముని లక్ష్మి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకున్నారు. ఆదివారం గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి వీధివీధినా పర్యటించిన ఆమెకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. , వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు నేరుగా ఇంటి గడపకే చేరాయని గుర్తుచేశారు. కుల, మత, రాజకీయ వివక్ష లేకుండా ప్రతి పేదవాడి కళ్లల్లో జగనన్న వెలుగులు నింపారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా ఎత్తేస్తూ పేదల పొట్ట కొడుతోందని మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అన్యాయాలను ఎదిరించాలన్నా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే గొంతును గెలిపించాలన్నా కె వి బి పురం మండలంలో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 5న జరగనున్న ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలందరూ ఏకమై ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, మన అభ్యర్థి కే ముని లక్ష్మి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మూర్తి మునెమ్మ సుబ్బయ్య, మాజీ సర్పంచులు జి. రామ్మోహన్ వర్మ, ఎన్. రాజేంద్ర, కె. దేవరాజ్, వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తగ్గువారిపల్లి వైఎస్సార్ పార్టీ ఎంపీటీసీ 2 అభ్యర్థి కిరణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం

బంగారుపాలెం,స్వర్ణ సాగరం,నవంబర్ 1

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి 2 వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కిరణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం తగ్గువారిపల్లి, మహబూబ్ నగర్ లలో పూతలపట్టు నియోజకవర్గం సమన్వయ కర్త సునీల్ కుమార్,వైఎస్ఆర్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి,ఎంబి కుమార్ రాజా,మాజీ మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ హేమచంద్ర,మైనార్టీ నాయకులు ఎస్ కె షాకీర్,బీసీ నాయకులు సురేంద్రబాబు, రఘు,మహేంద్ర, గజేంద్ర,హీదాయత్,ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ పాంపిలేట్లు పంచుతూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైయస్సార్ పార్టీ ఎంపీటీసీ 2 అభ్యర్థి కిరణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 50 సంవత్సరాలు నిండిన బీసీలకు పెన్షన్లు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని అమలు చేయలేదని విద్యార్థులకు కాల ర్షిప్పులు ఇంతవరకు వేయలేదని కూటమి ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలతో అధికారం చేపట్టిందని మాజీ ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి జగనన్న ఇండ్లు,ఆటో డ్రైవర్లకు బిసి కులస్తులకు సం వత్సరానికి ₹10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారని అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచారని నేడు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు రెండింతలు పెరగడంతో ప్రజలు కొనలేక తినలేక పోస్తులు ఉన్నారని ప్రతి పేదవాడు సంక్షేమ పథకాలు అందుకోవాలంటే వైఎస్ఆర్



పార్టీ అభ్యర్థుల ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయంతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగదీష్,భరత్,వెంకటేష్, బాబు,ఖాదర్ బాష,వెంకటప్ప, ఢిల్లిబాబు, తగ్గువారిపల్లి, అండారెడ్డిపల్లె, ఇందారమ్మ కాలనీ గ్రామస్తులు మైనారటి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు

మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఓటు వేసి గెలిపించాలని సాని భారతి

మనుబోలు స్వర్ణ సాగరం





మనుబోలు వన్ ఎంపీటీసీ టిడిపి అభ్యర్థి సాని భారతి కోరారు. ఆమెన్ ఆదివారం మనుబోలు ఒకటిలో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైసిపి హయాంలో అక్రమాలు అవినీతి అరాచకాలు ఎక్కువగా జరిగాయన్నారు. గతంలో ఐదేళ్ల పాలనలో సైడ్ కాలువలను నిర్మించారని ఇటీవల ఉపయోగం ఏమిటంటే ప్రశ్నించారు. అభివృద్ధికి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు తమను గుర్తించి ఓటు వేయాలని కోరారు. జడ్పిటిసి అభ్యర్థి పొట్టేల ప్రసాద్ ను తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పచ్చిపాల రామిరెడ్డి దండు చంద్రశేఖర్ రెడ్డి రాజా గౌడ్ పచ్చిపాల భార్గవి, పాశం నాగరాజు పాడి వినోద్, సురేష్,తదితరులు పాల్గొన్నారు

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బొమ్మిరెడ్డి జానకి

మనుబోలు స్వర్ణ సాగరం



మనుబోలు వైసీపీ బిట్ వన్ ఎంపీటీసీ అభ్యర్థి జానకి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మనుబోలులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి అన్నారు. పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. మనుబోలు గ్రామం అభివృద్ధి చెందాలంటే వైసీపీకే ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. అలాగే జడ్పిటిసి అభ్యర్థి వజ్రమ్మ కు ఓటు వేయాలని అత్యధిక మెజార్టీతో ఇద్దరిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగితే ఓట్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మహేంద్ర వర్మ దాసరి రాజేష్ తుపాకుల గిరి మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో వీరంపల్లి గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందినది పొట్టేళ్ల ప్రసాద్

మనుబోలు స్వర్ణ సాగరం



కూటమి ప్రభుత్వంలోని వీరంపల్లి అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని టీడీపీ జడ్పిటిసి అభ్యర్థి పొట్టేళ్ల ప్రసాద్ అన్నారు. ఆదివారం మనుబోలు మండలం వీరంపల్లి గ్రామంలో ఎంపీటీసీ కామేశ్వరమ్మ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ వీరంపల్లిలో డొంకలు బాగు చేస్తుంటే ఓ జాతీయ పార్టీ నాయకుడు అడ్డుకున్నారని ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని వీరంపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తాడని ఆయన ప్రశ్నించాడు. వీరంపల్లిలో మోడల్ స్కూల్ తీసుకువచ్చిన ఘనత మాదే అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పార్టీలుగాతీతంగా ఫండ్ మంజూరు చేయించిన ఘనత మాదే అన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే తమ పార్టీ కే ఓటు వేసి గెలిపించాలన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆశీస్సులతో ఎన్నికల బరిలో ఉన్న జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులైనా పొట్టేళ్ల ప్రసాద్ కామేశ్వరమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘురామయ్య అల్లాడి రవీంద్రారెడ్డి బోను బోయిన మధు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి గుడిపాక ఉదయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి బొబ్బేపల్లి బొడ్డేపల్లి

మనుబోలు స్వర్ణ సాగరం



సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సర్వేపల్లి అసెంబ్లీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు మండలంలో బిట్టు-2 ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండెపాక ఉదయ్ ప్రచారంలో పాల్గొనడం జరిగింది రాష్ట్ర ప్రజలందరూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి గ్రామాల అభివృద్ధికి యువత భవిష్యత్తుకి మన బిడ్డల భవిష్యత్తుకి తోడ్పడతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం కోటమే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రెండున్నర సంవత్సరకాలంలోనే రాష్ట్రం అనేక రకాలుగా అభివృద్ధి జరిగింది ఇంకా జరుగుతుంది కాబట్టే ప్రజలందరూ ఈ స్థానికు ఎన్నికలలో కూడా 2024లో ఏ విధంగా అయితే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు అదేవిధంగా ఆశీర్వదించి గెలిపించండి ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తూనము. తిరుపతి పార్లమెంట్ మెంబర్ పెనుబాక ప్రసాద్, నీటి సంఘ నంబర్ పెనుమాక మహేష్,జాకీర్, ఖాదర్ వల్లి శివరాత్రి సందీప్, పవన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు

గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా

గంగిరెడ్ల మేఘాలదేవి



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మేఘాలాదేవి ప్రచారం జోరుగా కొనసాగుతుంది గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని టిడిపి సీనియర్ నాయకురాలు గంగిరెడ్ల మేఘాలదేవి తెలిపారు, మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో 3 సిగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపునుండి తాను పోటీ చేస్తున్నానని తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆదివారం మేఘాలాదేవి పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల వద్ద నుండి ఓట్లను అభ్యర్థించారు,గ్రామంలో మూడవ సిగ్మెంట్లో, డ్రైనేజీల ఏర్పాట్లు,సిసి రహదారులు,తాగునీటి సమస్య,వంటి పలు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 11/1/2026 9:53 PM Page 4

ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన కూటమి అభ్యర్థుల ప్రచార కార్యక్రమం





స్వర్ణ సాగరం కె వి బి పురం:

కే.వి.బి.పురం మండలం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి మొగలి కల్పన యాదవ్ , ఎం ఏ రాజులకండ్రిగ సెగ్మెంట్ కూటమి ఎంపీటీసీ అభ్యర్థి పి. అమరావతి , కే.వి.బి.పురం సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి ఎన్. ఝాన్సీరాణి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది.ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రముఖులుపనబాక లక్ష్మి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు.నూకసాని బాలాజీ ఆంధ్రప్రదేశ్ టూరిజం చైర్మన్, తిరుపతి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు.కూరపాటి శంకర్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్.కోలా ఆనంద రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు. మొగలి మునస్వామి యాదవ్ కే.వి.బి.పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.ఈ సందర్భంగా కే.వి.బి.పురం మండలంలోని ఎంఏ రాజులకండ్రిగ మరియు కే.వి.బి.పురం ఎంపీటీసీ సెగ్మెంట్లలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రతి గడపకూ వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విధి నిర్వహణలో కానిస్టేబుల్‌కు ఆటంకం..ఇద్దరు యువకులు అరెస్ట్

విధులకు అడ్డుపడి దురుసుగా ప్రవర్తించిన నిందితులు

అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన డోర్నకల్ పోలీసులు

స్వర్ణ సాగరం డోర్నకల్ నవంబర్ 01

విధి నిర్వహణలో ఉన్న బ్లూకోల్ట్ కానిస్టేబుల్‌ను అడ్డుకుని, విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు యువకులను డోర్నకల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.డోర్నకల్ పట్టణానికి చెందిన గూగులోత్ శ్రీరామ్, బదావత్ సునీల్ విధుల్లో ఉన్న బ్లూకోల్ట్ కానిస్టేబుల్ కిషోర్ పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, ఆయన విధులకు ఆటంకం కలిగించి వెళ్లకుండా అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు. కానిస్టేబుల్ కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్ ఈ.చంద్రమౌళి ఆదేశాలతో ఎస్సై జె. ఝాన్సీ కేసులో చర్యలు చేపట్టారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ ఈ. చంద్రమౌళి మాట్లాడుతూ..విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం - ప్రజా సంక్షేమ పాలనము సాధిద్దాం

వెలిగండ్ల మండలం వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి కటికల వెంకటరత్నం హోరా హోరీగా ఎన్నికల ప్రచారం



కనిగిరి స్వర్ణ సాగరం నవంబర్ 01

వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి కటికల వెంకటరత్నం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి గారు మరియు మండల పార్టీ నాయకులు వైసీపీ వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి గారు వెలిగండ్ల మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, వెలిగండ్ల మాజీ సర్పంచ్ తాతపూడి సురేష్,ఎలుక నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు పెరుగు తిరుపాల్ యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు సర్ను రవణయ్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు సూరబోయిన గురుప్రసాద్, అయినకోట వెంకట రంగయ్య, అనిశెట్టి కృష్ణ, చిట్టి రవి, తాతపూడి మోషే, తాతపూడి స్టాండ్లీ, మేళం చిన్న, పగడాల చక్రిరావు, షేక్ కమల్ వలి, మేళం వెంకటేశ్వర్లు, తాతపూడి సురేష్ బెన్ని, చందా కాశిరెడ్డి, రాయళ్ల కొండలరావు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు

కనిగిరి మున్సిపల్ ఎన్నికల్లో 83.86 శాతం పోలింగ్ నమోదు

కనిగిరి స్వర్ణ సాగరం నవంబర్ 01

కనిగిరి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు 6వ వార్డు, 29వ వార్డుల్లో మొత్తం మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించడం జరిగిందని కమీషనర్ ఉ అసిస్టెంట్ ఎన్నికల అధికారి పి. శ్రీధర్ తెలిపారు. ఆదివారం జరిగిన పోలింగ్ లో 6వ, 29 వ వార్డుల్లో మొత్తం 2,429 మంది ఓటర్లు ఉండగా, 2,037 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మహిళలు 993 మంది, పురుషులు 1044 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. మొత్తం 83.86 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు.

వార్డుల వారీగా పోలింగ్ వివరాలు:6వ వార్డు: మొత్తం ఓటర్లు 1,431 మంది కాగా, 1,258 మంది ఓటు వేశారు. మహిళలు 624 మంది, పురుషులు 634 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు29వ వార్డు: మొత్తం ఓటర్లు 998 మంది కాగా, 779 మంది ఓటు వేశారు. మహిళలు





369 మంది, పురుషులు 410 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీయుత జిల్లా కలెక్టర్ ఉ జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయ సునీత పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.రెండు వార్డుల్లో కలిపి 83.86 శాతం పోలింగ్ నమోదు కావడంతో ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల భాగస్వామ్యం నమోదైందని కమీషనర్ తెలిపారు.

భట్లకనుపూరులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి ప్రజాదరణ.. ప్రచారానికి విశేష స్పందన!

ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ ప్రాధాన్యత -- గుడ్ల వెంకటరెడ్డి

బూదురు శ్రీనివాసులుకు మద్దతుగా ఎస్సీ కాలనీలో ముమ్మర ప్రచారం

తమకు అండగా నిలిచే నాయకత్వానికే మద్దతంటూ ప్రజలు భరోసా

ఓజిలి(స్వర్ణ-సాగరం)నవంబర్ 01:

తిరుపతి జిల్లా ఓజిలి మండలం భట్లకనుపూరు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదురు శ్రీనివాసులుకు మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుడ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భట్లకనుపూరు ఎస్సీ కాలనీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గుడ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. భట్లకనుపూరు సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.ప్రజాప్రతినిధి అంటే కేవలం ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే వ్యక్తి మాత్రమే కాకుండా.. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకునే వ్యక్తి కావాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి గొంతుకగా నిలిచే నాయకత్వాన్ని ఆదరించాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు,చేపట్టిన కార్యక్రమా లను ప్రజలు గుర్తు చేసుకోవాలని వెంకటరెడ్డి అన్నారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి బూదురు శ్రీనివాసులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు ప్రచారంలో స్థానిక ప్రజల నుంచి వ్యక్తమైన స్పందన రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో గ్రామ అభివృద్ధి విషయంలో గుడ్ల వెంకటరెడ్డి అందించిన సహకారాన్ని పలువురు స్థానికులు గుర్తుచేసుకున్నారు.ఏ సమస్య వచ్చినా తమకు అండగా నిలుస్తూ,తమ కష్టసుఖాల్లో తోడుగా ఉండే నాయకత్వం తమకు అవసరమని పేర్కొన్నారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకులకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రజల సమస్యలే ఎజెండాగా..అభివృద్ధే లక్ష్యంగా సాగిన ఈ ప్రచారంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. బూదురు శ్రీనివాసులుకు మద్దతుగా సాగిన ప్రచారానికి ప్రజల నుంచి లభించిన స్పందన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రజల విశ్వాసాన్ని ఓట్ల రూపంలోకి మార్చుకునే దిశగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

కుందకూరులో వైసీపీకి షాక్.. టీడీపీలోకి 300 మంది చేరిక

మాజీ సర్పంచ్ ఇనమల్ల శీనయ్య ఆధ్వర్యంలో

టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



గూడూరు:(స్వర్ణ సాగరం) నవంబర్1

గూడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. గూడూరు మండలం కుందకూరు పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఇనమల్ల శీనయ్య ఆధ్వర్యంలో సుమారు 300 మంది వైసీపీ కార్యకర్తలు ఆదివారం టీడీపీలో చేరారు. గూడూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాశం సునీల్ కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు తెలుగుదేశం పార్టీపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమని ప్రజలు నమ్ముతున్నారని పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని అన్నారు.గతంలో నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల అడగడానికి వస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విద్యావంతులు, సమాజంపై అవగాహన కలిగిన అభ్యర్థులకు అవకాశం కల్పించామని, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నిశ్చితార్థం వేడుకకు హాజరైన కనిగిరి వైఎస్సార్సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం నవంబర్ 01

కనిగిరి,ఎం.బి.ఆర్ కళ్యాణమండపంలో ఆదివారం మధ్యాహ్నం కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కుమారుడు , మాజీ కౌన్సిలర్ షేక్ ఖాసిం షా కుమార్తె నిశ్చితార్థం వేడుకలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కూటమి అభ్యర్థులు



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలంలోని చిన్నయగుంట, గోవిందపనాయుడు కండ్రిగ,పెద్దపాలావేడు ఆర్. అన్నంతపురం పంచాయతీ లో గత మూడు సంవత్సరాలుగా ఊహించని రీతిలో అభివృద్ధి పనులు జరిగాయని పంచాయతీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, కొత్త కరెంటు స్తంభాల ఏర్పాటు, గ్రావెల్ రోడ్డులు , నీర్మాణాలు జరిగిందని గుర్తు చేసుకున్నారు. చిన్నయగుంట పంచాయతీ లో సుమారుగా 25లక్షలు నిధులతో వర్క్ లు చేస్తుండటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పంచాయతీ లకు విచ్చేసిన ఆర్. అనంతపురం ఎంపీటీసీ మరియు జడ్పిటిసి అభ్యర్థి లను అత్యంత సంతోషంతో, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. పంచాయతీ లో జరిగిన అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వాళ్ళకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా .సుధాకర్ నాయుడు మాట్లాడుతూ.. పంచాయతీలో జరిగిన అభివృద్ధిని ఒక రోల్ మోడల్‌గా ఆదర్శంగా తీసుకుని, రాబోయే రోజుల్లో తన ఆర్.అనంతపురం ఎంపీటీసీ సెగ్మెంట్ మొత్తాన్ని ఇదే రీతిలో అద్భుతంగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు బలమైన వాగ్దానం చేశారు. రాబోయే ఎన్నికల్లో తనపై నమ్మకంతో 'సైకిల్ గుర్తు పై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీ నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.రానున్న రోజుల్లో పంచాయతీ లను మరిన్ని వసతులతో మరింతగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాము. . మురళి . శేఖర్. కాశీ నాయుడు. శ్రీనివాసులు నాయుడు.నరేంద్ర. శశి యాదవ్. శ్రీనివాసులు. ప్రకాష్ నాయుడు. మరియు పంచాయతీ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు మరియు యువకులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుందాం

-- డిపో మేనేజర్ మహమ్మద్ సయాన బేగం



కనిగిరి స్వర్ణ సాగరం నవంబర్, 01

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం కనిగిరి ఆర్టీసీ డిపోలో యోగాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయాన బేగం నేతృత్వంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు గురుస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు వివిధ యోగాసనాలు, ధ్యానం వంటి అభ్యాసాలను నిర్వహించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.డిపో మేనేజర్ మహమ్మద్ సయాన బేగం మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థకు బలమని, ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటూ ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ వారోత్సవాలు నవంబర్ 1 నుండి 7 వ తేది వరకు ఒక వారం ఏడు కార్యచరణలు ఒకే భూగ్రహం అనే ధీమ్ తో నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం సుస్థిర జీవనశైలిని అలవర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్లు,ఆర్టీసీ ఉద్యోగులు,గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 11/1/2026 9:53 PM Page 5

గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేద్దాం







డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం నవంబర్ 01

వెలిగండ్ల మండలం,మొగులూరు ఎస్సీ కాలనీ, పద్మాపురం,పద్మాపురం ఎస్సీ కాలనీలో జడ్పిటిసి అభ్యర్థి మరియు పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి, కరపత్రాలు పంపిణీ చేసి, ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి వైయస్ఆర్ సీపీ అభ్యర్థి కటికల వెంకట రత్నం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కోరారు.జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కటికల వెంకటరత్నం గారిని ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజలతో మమేకమవుతూ వైసీపీ అభ్యర్థి కి అపూర్వ స్వాగతం ప్రజలు పలికి ముందుగా స్థానిక చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు.ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నాయకులకు ఎన్నికలంటేనే భయం పట్టుకుందని, ఎన్నికలకు వెళ్తే ఓడిపోతామనే భయంతోనే వారు సక్రమంగా ఎన్నికలు జరపకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న నాయకులు నానావిధాలైన క్రూరమైన చేష్టలకు పాల్పడుతున్నారని, చాలామంది టీడీపీ నాయకులు ఓడిపోతామనే భయంతో పిరికిపందలుగా మారి ఏదో ఒక విధంగా ఎన్నికలలో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజలు కూటమి నాయకుల అసమర్థ పాలనను అస్సలు కోరుకోవడం లేదని, ఈ విషయం తెలిసేసరికి వీరికి గెలిచే అవకాశం లేదనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలను ఏదోలా గట్టెక్కాలని, పరువు కాపాడుకోవాలని చూస్తున్నారే తప్ప, నిజంగా ఎన్నికలు నిర్వహించే ధైర్యం వారికి లేదని స్పష్టం చేశారు. కూటమి నాయకులు వైయస్ఆర్ సీపీ నాయకులను నామినేషన్లు కూడా వేయనీయకుండా, నామినేషన్ పత్రాలను సైతం చించేస్తున్న సంఘటనలు అన్ని చోట్ల కనిపించాయని, ఎక్కడ చూసిన దాడులు దౌర్జన్యాలు చేసి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంట్లోనూ వైయస్ఆర్ సీపీ పట్ల ఉన్న ఆదరణతో గెలుస్తుందనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. కూటమి నాయకులు ప్రజలను మోసం చేసేందుకు ఎన్నికల సమయంలో రకరకాల కుట్రలు పన్నుతున్నారని, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మహిళలు పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా, నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయినా కనీసం స్పందించని నాయకులు ప్రజలను భయపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని దద్దాల నారాయణ యాదవ్ విమర్శించారు.ఎన్నికలలు సజావుగా జరిగితే జడ్పీటీసీ అభ్యర్థిగా కటికల వెంకటరత్నం ఖచ్చితంగా మంచి మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరూ కూడా తమ అమూల్యమైన ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి, వైయస్ఆర్ సీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే గెలుపు మనదేనని స్పష్టమవుతోందని, ప్రతి ఒక్క కార్యకర్త సైతం ఫ్యాను గుర్తుపై ఓటు వేయించేలా సైనికులులా పనిచేయాలని దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ వివిధ అనుబంధ విభాగాల సభ్యులు మరియు మండల, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

కాండ్రలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి రూపకళ జోరుగా ప్రచారం

ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసిన అభ్యర్థి.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి

గూడూరు, (స్వర్ణ సాగరం) నవంబర్ 1:

గూడూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఇందులో భాగంగా మేకనూరు ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోని కాండ్ర గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఉగ్గుమూడి రూపకళ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు వివిధ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.వైఎస్ఆర్సీపీ నాయకుడు కాండ్ర రవిరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పార్టీ విధానాలు, గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా అభ్యర్థి ఉగ్గుమూడి రూపకళ మాట్లాడుతూ.. మేకనూరు ఎంపీటీసీ సెగ్మెంట్ నుంచి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచానని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.వైఎస్ ఆర్సీపీ నాయకుడు కాండ్ర రవిరాజు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మహిళా సంక్షేమం, రైతుల సంక్షేమం వంటి రంగాల్లో అమలు చేసిన పథకాలను ప్రజలకు గుర్తు చేస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని విమర్శించారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజలకు అండగా నిలిచే వైఎస్ ఆర్సీపీ అభ్యర్థి రూపకళను గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన ఓటర్లను కోరారు. గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు.ఈ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రచారాన్ని మరింత విస్తృతం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





కలిపేడు సెగ్మెంట్‌లో వైసీపీ రూరల్ అధ్యక్షుడు కిషోర్ యాదవ్ వ్యూహాత్మక ప్రచార పర్వం!

ప్రజాక్షేత్రంలోకి యువ అభ్యర్థి.. గెలుపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అడుగులు

కలిపేడు అభివృద్ధికి యువ నాయకత్వం.. పవన్ కుమార్‌కు మద్దతుగా కిషోర్ యాదవ్ ప్రచారం

ఎన్నికల బరిలో పవన్ కుమార్.. ప్రచార బాధ్యతల్లో కిషోర్ యాదవ్ దూకుడు!

నాయుడుపేట(స్వర్ణ-సాగరం)నవంబర్ 01:

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం కలిపేడు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకర పవన్ కుమార్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. నాయుడుపేట మండల రూరల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒట్టూరు కిషోర్ యాదవ్ సారథ్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఓటర్లను నేరుగా కలుసుకుంటూ పార్టీ అభ్యర్థికి మద్దతుగా విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఒట్టూరు కిషోర్ యాదవ్ మాట్లాడుతూ.. కలిపేడు సెగ్మెంట్ అభివృద్ధికి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే అభ్యర్థి సుంకర పవన్ కుమార్ అని, రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.అనంతరం అభ్యర్థి సుంకర పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో విజయం సాధిస్తే పదవిని అలంకారంగా కాకుండా ప్రజాసేవకు లభించిన అవకాశంగా భావిస్తానని స్పష్టం చేశారు. కలిపేడు సెగ్మెంట్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల ప్రజా పరిషత్‌లో బలంగా తన గళాన్ని వినిపిస్తానన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామినవుతానని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. యువతకు ప్రజాసేవలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తాను ఎన్నికల బరిలో నిలిచానని, తనపై నమ్మకంతో ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకోవాలని పవన్ కుమార్ కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.కలిపేడు సెగ్మెంట్‌లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఒట్టూరు కిషోర్ యాదవ్ స్వయంగా ప్రచార బాధ్యతలను చేపట్టడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తికాయల శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కిరమంద వైఎస్సార్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జి సుబ్రహ్మణ్యం ఇంటింట ప్రచారం



బంగారుపాలెం,స్వర్ణ సాగరం,నవంబర్ 1

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని కిరమంద వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జి సుబ్రహ్మణ్యం ను భారీ మెజార్టీతో గెలిపించాలని పూతలపట్టు నియోజకవర్గం సమన్వయ కర్త సునీల్ కుమార్,మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి,రాష్ట్ర పాలఏకిరి సంఘం అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా,మాజీ మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి,కొదలమడుగు మాజీ సర్పంచ్ మాలతీ ఆధ్వర్యంలో కొదలమడుగు,బండ్లదొడ్డి గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ పాంపిలేట్లు పంచుతూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి కిరమంద వైయస్సార్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జి సుబ్రహ్మణ్యం ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 50 సంవత్సరాలు నిండిన బీసీలకు పెన్షన్లు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని అమలు చేయలేదని విద్యార్థులకు కాలర్షిప్పులు ఇంతవరకు వేయలేదని కూటమి ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలతో అధికారం చేపట్టిందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి జగనన్న ఇండ్లు,ఆటో డ్రైవర్లకు బిసి కులస్తులకు 10,000 రూపాయలు ఆర్థిక సాయం,డ్వాక్రా రుణాల మాఫీ,డ్వాక్రా సంఘాల వారికి వడ్డీ డబ్బులు అందించారని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు అందించి వృద్ధులకు ఇంటి వద్దకే పెన్షన్లు,గ్రామస్థులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దని కనుక జరుగునున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి జి సుబ్రహ్మణ్యం అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కిరమంద ఎంపీటీసీ రవి,కిరమంద సర్పంచ్ రాజా,బండ్లదొడ్డి,కొ దలమడుగు,సాముచేను మిట్ట,కిరమంద వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు

కూటమి దుర్మార్గాలు ఇక చెల్లవు కామిరెడ్డి గెలుపు తథ్యం



పెళ్లకూరు స్వర్ణసాగరం నవంబర్ 1

రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు పాటించాల్సిన సమయంలో కూటమి రౌడీ మూకలు చేస్తున్న దుర్మార్గాలు ఇక చల్లని, అత్యున్నత న్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేసి ఉందని కామిరెడ్డి రజిని వెల్లడించారు. ఆదివారం చింతపూడి, పుల్లూరు, పసుపు కండ్రిగ, లక్ష్మీనాయుడుకండ్రిగ, నెలబల్లి, భీమవరం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెళ్లకూరు జెడ్పిటిసి బరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కామిరెడ్డికి విజయం చేకూరాలని దేవుని ప్రార్థించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన కొందరు పోలీసులు చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యంగా వ్యవహరించడం సిగ్గుచేటుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం అండతో పోలీసులను అడ్డంపెట్టుకుని కూటమి రౌడీ మూకల చేయిస్తున్న రౌడీయిజం ప్రజాస్వామ్య చరిత్రలో హీనమైనదిగా పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనలో రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి దోపిడీ రాజ్యాంగ మార్చేసిన చరిత్ర హీనులు కూటమి పాలకులని తీవ్రంగా విమర్శించారు. ఎంతో ఆనందంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన కూటమి నేతలకు ఇక పుట్టగతులు ఉండవని వెల్లడించారు. ఈనెల 5వ తేదీన జరగబోయే జడ్పిటిసి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి పెళ్ళకూరు జడ్పిటిసిగా సత్యనారాయణ రెడ్డిని కలవకూరు ఎంపీటీసీగా బండి బాలచంద్ర ను భారీ ఆధిక్యంతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

బాధిత బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి ..సిపిఐ నాయకుల డిమాండ్

గూడూరు : స్వర్ణ సాగరం నవంబర్1



అనంతపురం జిల్లా రాప్తాడులో శనివారం ఓ ఉన్మాది చేసిన ఘాతుకాన్ని గూడూరు పట్టణ సిపిఐ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ మాట్లాడారు. అనంతపురం జిల్లా రాప్తాడు పట్టణ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రేమోన్మాది తరగతి గదిలో జొరబడి ఎలక్ట్రికల్ రంపంతో 10వ తరగతి చదివే బాలికపై దాడిచేసిన ఘటన బాధాకరం అన్నారు. అడ్డొచ్చిన విద్యార్థినులను కూడా గాయపరిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బాధిత బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే. నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు(సీపీఎల్), మణి తదితరులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 11/1/2026 9:53 PM Page 6

ఇంటింటికీ సురేష్ గౌడ్.. ప్రజల ఆదరణే తన బలమంటూ ముందడుగు!

ప్రజాసేవే లక్ష్యం.. ఇనుగుంట బరిలో రామబత్తిన సురేష్ గౌడ్

వజ్జువారిపాలెంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన.. ఇంటింటా ప్రచారంతో సందడి

ఓజిలి(స్వర్ణ-సాగరం)నవంబర్ 01:

ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసు కుంటూ.. ప్రతి ఇంటి గడప తొక్కుతూ.. ఆత్మీయ పలకరింపులతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు ఓజిలి మండలం ఇనుగుంట ఎంపీటీసీ సెగ్మెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామబత్తిన సురేష్ గౌడ్. ఆదివారం వజ్జువారిపాలెంలో ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఇంటింటి సందర్శనలతో ఉత్సాహంగా సాగింది. కేవలం ఓట్లు అభ్యర్థించడమే కాకుండా ప్రజలతో మమేకమవుతూ, వారి అవసరాలు, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు.ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు నమస్కరిస్తూ,పార్టీ ఎన్నికల కరపత్రాలను అందజేశారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రామబత్తిన



సురేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా స్వీకరిస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సెగ్మెంట్ పరిధిలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలబడటమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొంటూ.. ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ, రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బిడ్డగా తనకు ఒక అవకాశం కల్పించి, ప్రజాసేవ చేసే బాధ్యతను అప్పగించాలని కోరారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో ఎన్నికల్లో విజయం సాధించి ఇనుగుంట సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు.. సమస్యలపై అవగాహన.. సేవ చేయాలనే సంకల్పం అనే నినాదంతో సాగిన ఆయన ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ రెడ్డి,ముమ్మాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ.. బూరుగడ్డలో డ్రైనేజీపైనే ఇందిరాగాంధీ విగ్రహం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇలాకాలోనే దుస్థితి

అధికార పార్టీ స్థానిక నేతల తీరుపై బూరుగడ్డ ప్రజల తీవ్ర ఆగ్రహం





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా నవంబర్ 01

భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా బూరుగడ్డ గ్రామంలోని ఆమె విగ్రహ పరిస్థితి తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని విగ్రహం పూర్తిగా శిథిలావస్థకు చేరడమే కాకుండా,మురికి కాలువ (డ్రైనేజీ) పైనే ఉండటం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలోని గ్రామంలో,కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేత విగ్రహం ఇలా నిరాదరణకు గురికావడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పార్టీలో తామే ముఖ్య నాయకులమని చెప్పుకునే స్థానిక నేతలు కనీస నిర్వహణను కూడా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.గ్రామాభివృద్ధి పేరిట కోట్ల రూపాయల నిధులు దండుకుంటూ సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నారని,గ్రామానికి చేసిందేమీ లేదని ప్రజలు మండిపడుతున్నారు. సొంత ఊరి పదవులను పరాయి వ్యక్తులకు కట్టబెట్టడంలో ముందుండే నేతలు,స్వగ్రామాన్ని మాత్రం విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విగ్రహాన్ని గౌరవప్రదమైన స్థలంలో పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జాండ్రపేట గ్రామంలో వైసీపీ పార్టీ ఎన్నికల ప్రచారంలో అపశృతి

మద్యం మత్తులో మితిమీరిన వేగంతో ప్రచారం చేస్తున్న కార్యకర్తలపై దూసుకెళ్లిన కారు

ప్రమాదంలో కావలి వెంకటేష్ కు తీవ్ర గాయాలు అవ్వడంతో నెల్లూరు నారాయణ వైద్యశాల తరలించిన ఏనుగు సుధాకర్ నాయుడు

ప్రమాదంలో దెబ్బతిన్న డిజైర్ కారు ద్విచక్ర వాహనం



స్వర్ణసాగరం వాకాడు

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కొండాపురం సిగ్మెంట్ లోని జాండ్రపేట గ్రామంలో వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా వెంకటగిరి సమీపంలోని గొల్లపల్లి నుండి తూపిలిపాలెం సముద్రం దగ్గరకు వచ్చి మద్యం సేవించి తిరుగు ప్రయాణంలో మితిమీరిన వేగంతో కారును నడుపుతూ పక్కన నిలిపిన డిజైర్ కారును, ద్విచక్రవాహాన్ని గుద్దుకుంటూ ప్రచారంలో ఉన్న కార్యకర్తలపై దూసుకెళ్లడంతో కావాలి వెంకటేష్ అనే యువకుడి కు తీవ్ర గాయాలపాలై అస్వస్థతకు గురైనాడు వెంటనే గ్రామస్తులు స్థానిక వైసీపీ నాయకుడు ఏనుగు సుధాకర్ నాయుడుకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందిచి క్షతగాత్రుడిని నెల్లూరు లోని నారాయణ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదం చేసిన వ్యక్తులను గ్రామస్తులు దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై స్పందించిన సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచేసారు.

కోట సెగ్మెంట్లో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి ఎన్నికల ప్రచారం

నెల్లూరు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్, నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మమ్మ గిరిజన కాలనీలో ఇంటింటికి ప్రచారం

కోట బిట్ 3 ఎంపీటీసీ అభ్యర్థి సిద్దపరెడ్డి పోలమ్మ, జడ్పిటిసి అభ్యర్థి తిరుమూరు వజ్రమ్మ గెలిపించాలంటూ వినతి





స్వర్ణసాగరం కోట

మండల కేంద్రంలోని కోట సెగ్మెంట్ లోని తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం భారీ స్థాయిలో నిర్వహించారు. నెల్లూరు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోట బిట్ 3 లోని లక్ష్మమ్మ గిరిజన కాలనీలో ఎంపీటీసీ అభ్యర్థి సిద్ధారెడ్డి పోలమ్మ,జడ్పిటిసి అభ్యర్థి తిరుమూరు వజ్రమ్మ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమా లను దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలమని నాయకులు ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు,తూపిలి రాధయ్య, మాణికల పవన్ కుమార్, దారా సురేష్, షంషుద్దీన్, నౌషద్ భాష, సోషల్ మీడియా అధ్యక్షులు మేజర్ మధుబాబు, వెంకటేష్, వెంకట్,నిలేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొరసు తుఫాన్ ప్రభావం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ రమాదేవి



మనుబోలు స్వర్ణ సాగరం

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మనుబోలు రెవిన్యూ అధికారి తహసిల్దార్ రమాదేవి మొరసు తుఫాను ప్రభావం రేపు ఎల్లుండి రెండు రోజులు మన జిల్లాలో తీవ్రప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇళ్ల నుండి బయటకు వెళ్లవద్దని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు అత్యవసరమైతే తప్ప ఇళ్లల్లో నుండి బయటకు రావద్దని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ యంత్రాంగం పేర్కొంది ముఖ్యంగా ఆవులు గేదెలు పశువులను కూడా బయట మేతకు పంప వద్దని హెచ్చరించారు తుఫాన్ ప్రభావం తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు బయటకు రా వద్దని కోరారు

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

నవంబర్ 3న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.

-- జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, IPS.

చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, పలమనేరు,

నగరి, కుప్పం మున్సిపాలిటీల పరిధిలో ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా పోలీసు శాఖ విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. సమస్యాత్మక, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టడంతో పాటు, మొబైల్ పెట్రోలింగ్ బృందాలు విస్తృతంగా గస్తీ నిర్వహించాయి. పోలింగ్ కేంద్రాల వద్ద



ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఇదిలా ఉండగా, నవంబర్ 3వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద బహుళ అంచెల భద్రత, బందోబస్తు, నిరంతర నిఘా ఏర్పాటు చేయనున్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బాణసంచా కాల్చడం వంటి చర్యల విషయంలో పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రజలకు, రాజకీయ పార్టీల నాయకులకు, అభ్యర్థులకు, ఎన్నికల సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కౌంటింగ్ ప్రక్రియ కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

హరినాథ్ రెడ్డి సమక్షంలో జనసందోహం..

200 మందితో కాకాని రవికి మద్దతుగా ప్రచారం!

మానమాలలో హరినాథ్ రెడ్డి నాయకత్వానికి ప్రజా స్పందన.. కాకాని రవి గెలుపే లక్ష్యంగా అడుగులు

పిలిస్తే పలికే నాయకుడు.. ప్రజల్లో ఒకడిగా ఉండే వ్యక్తి.. కాకాని రవికి మద్దతుగా హరినాథ్ రెడ్డి పిలుపు!



ఓజిలి(స్వర్ణ-సాగరం)నవంబర్ 01:

తిరుపతి జిల్లా ఓజిలి మండలం వెంకటరెడ్డిపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్‌లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది మానమాల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కాకాని రవికి మద్దతుగా ప్రజాదరణ కలిగిన నాయకుడు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి సమక్షంలో ఆదివారం సుమారు 200 మందితో భారీ స్థాయిలో ఎన్నికలప్రచారం నిర్వహించారు.నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం తో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఉచ్చూరు హరినాథ్ రెడ్డిమాట్లాడుతూ కాకాని రవి అంటే ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని, పిలిస్తే పలికే మనిషిగా, మనలో ఒకరిగా కలిసిపోయే సౌమ్య స్వభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, అవసరమైన సమయంలో అండగా నిలిచే వ్యక్తులకు ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చేనాయకుడు కాకుండా ఎన్నికల అనంతరం కూడా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి కాకాని రవి అని పేర్కొన్నారు. వెంకటరెడ్డిపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా ఆయనకు ఒక అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్య మైన ఓటు వేసి కాకాని రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం ప్రచార బృందం మానమాల గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలను కలుసుకుంది. ఇంటింటికీ వెళ్లి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించింది. సుమారు 200 మందితో సాగిన ఈ ప్రచారం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారంలో పాల్గొని కాకాని రవి విజయానికి కృషి చేశారు.మానమాల గ్రామంలో హరినాథ్ రెడ్డి సమక్షంలో సాగిన ఈ ప్రచారం వెంకటరెడ్డిపాలెం సెగ్మెంట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పదవి కోసం కాదు.. ప్రజాసేవ కోసమే పోటీ: కొండూరు మల్లీశ్వరి

ఆర్మేనుపాడు సెగ్మెంట్ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తా..

సైకిల్ గుర్తుపై ఓటేయాలని ఓటర్లకు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి కొండూరు మల్లీశ్వరి విజ్ఞప్తి



ఓజిలి(స్వర్ణ-సాగరం)నవంబర్ 01

ప్రజల ఆదరాభిమానాలతో గెలుపొందితే ఆర్మేనుపాడు సెగ్మెంట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి కొండూరు మల్లీశ్వరి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె సెగ్మెంట్ పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా మల్లీశ్వరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేవలం హామీలకే పరిమితం కాకూడదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఆర్మేనుపాడు సెగ్మెంట్ ప్రజల సమస్యలను మండల ప్రజా పరిషత్ సమావేశాల్లో బలంగా ప్రస్తావిస్తూ,వారి తరపున పోరాడే ప్రతినిధిగా నిలుస్తానని స్పష్టం చేశారు.గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు, అధ్వానంగా ఉన్న రహదారులు, పారిశుధ్య లోపాలు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల కొరత వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు జవాబుదారీ గా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్న ఆమె.. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. పదవిని అధికారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే పవిత్రమైన బాధ్యతగా భావిస్తానని తెలిపారు.ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే మాటలకే పరిమితం కాకుండా చేతల్లో తన పనితీరును నిరూపించుకుంటానని మల్లీశ్వరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు గుజ్జలపూడి విజయకుమార్ నాయుడు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గుంటమడుగు కార్తీక్ రాజు, జనసేన పార్టీ నాయకుడు శోభన్ బాబు,మాజీ సర్పంచులు సురేష్ రాజు, వినోద్ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొద్దు చంద్ర, అశోక్ రాజు, పరంధామరాజు, కోటి రాజు, మల్లికార్జున రాజుతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

ఎన్టీఆర్ 'డ్రాగన్'కు ఇద్దరు సంగీత దర్శకులా.. అసలు కథేంటి?

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'డ్రాగన్'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన నాలుగు నిమిషాల నిడివి ఉన్న గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ఎన్టీఆర్ పాత్ర తీరు, ఆయన చెప్పిన పవర్‌ఫుల్ డైలాగులు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో చర్చకు దారితీసింది.



'డ్రాగన్' చిత్రానికి ఇప్పటికే సంగీత దర్శకుడు రవి బసూర్ పనిచేస్తున్నారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా మరో సంగీత దర్శకుడు శశ్వత్ సచ్‌దేవ్ పేరు తెరపైకి రావడంతో కొత్త చర్చ మొదలైంది. రవి బసూర్ స్థానంలో శశ్వత్ సచ్‌దేవ్‌ను తీసుకుంటున్నారా? లేక ఈ భారీ ప్రాజెక్ట్‌కు ఇద్దరు సంగీత దర్శకులు కలిసి పనిచేయబోతున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఇద్దరూ ఈ సినిమాకు సంగీతం అందిస్తే ప్రేక్షకులకు సరికొత్త సంగీత అనుభూతి లభించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

రవి బసూర్ మాస్ నేపథ్య సంగీతం, శశ్వత్ సచ్‌దేవ్ విభిన్నమైన సంగీత శైలి కలిస్తే తెరపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు నేపథ్య సంగీతానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ముఖ్యంగా భారీ యాక్షన్ సన్నివేశాలను మరింత ప్రభావవంతంగా చూపించడంలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుంది. 'డ్రాగన్' కథలోనూ భావోద్వేగాలు, యాక్షన్ ప్రధానంగా ఉండనున్నాయనే ప్రచారం నేపథ్యంలో సంగీతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని టాక్. 1967 నాటి ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితుల నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ వరకు సాగే కథాంశంతో ఈ సినిమా రూపొందుతోందని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యానికి తగ్గట్టుగా సంగీతం, నేపథ్య స్వరాలు ఉండటం చాలా ముఖ్యమని సినీ అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వార్ 2'తో ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయిన ఎన్టీఆర్.. 'డ్రాగన్'తో మరోసారి పాన్ ఇండియా స్థాయిలో తన సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. అయితే రవి బసూర్, శశ్వత్ సచ్‌దేవ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారా? లేక సంగీత దర్శకుడి విషయంలో మార్పు జరిగిందా? అనే అంశాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు.

పవన్ కల్యాణ్ 33వ సినిమాకు రంగం సిద్ధం

దర్శకుల రేసులో అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి!

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవ, పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మళ్లీ వెండితెరపై సందడి చేయనున్నారనే దాని గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. రాజకీయాల్లో కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ సినిమాలకు దూరమవుతారని చాలామంది భావించారు. అయితే తన అభిమానుల కోసం మరో చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు ఆయన సిద్ధమవుతున్నారనే ప్రచారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. పవన్ కెరీర్‌లో 33వ సినిమాగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థపై నిర్మించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పవన్ కల్యాణ్, దిల్ రాజు కలయికలో వచ్చిన 'వకీల్ సాబ్' మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో పవన్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి పనిచేయబోతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తన రాజకీయ, పాలనా బాధ్యతలకు ఇబ్బంది కలగకుండా పవన్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కాల్షీట్లు కేటాయించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పవన్ 33వ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇద్దరు ప్రముఖ దర్శకుల పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో ఒకరు అనిల్ రావిపూడి కాగా, మరొకరు వంశీ పైడిపల్లి. కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో వరుస విజయాలు అందుకుంటున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలయికలో తెరకెక్కనున్న మల్టీస్టారర్ పనుల్లో బిజీగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు వంశీ పైడిపల్లి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నారు. ఈ ఇద్దరిలో పవన్ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఈ సినిమాలో పవన్ సరసన నటించే హీరోయిన్ విషయంలోనూ పలు పేర్లు తెరపైకి వస్తున్నాయి. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రుక్మిణి వసంత్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమాలోనూ నటిస్తున్నారు. మరోవైపు 'ది రాజా సాబ్'తో ప్రేక్షకులను పలకరించనున్న మాళవిక మోహనన్ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే వీరిలో ఎవరినైనా హీరోయిన్‌గా ఎంపిక చేశారా? లేదా? అనే విషయంపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. పవన్ కల్యాణ్ 33వ సినిమాకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. దర్శకుడు, హీరోయిన్, చిత్రీకరణ ప్రారంభ తేదీ, కథాంశం వంటి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



నాతో క్షమాపణలు చెప్పించారు.. ఇప్పుడు అవే పనులు బహిరంగంగా చేస్తున్నారు - అనుపమ పరమేశ్వరన్

ప్రముఖ టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా వేదికగా పెట్టిన ఒక ఆవేదనభరితమైన పోస్ట్ ప్రస్తుతం సినీ వర్గాల్లోనూ, నెట్టింటనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మరియు ఆన్‌లైన్ వేదికలపై మనుషుల ప్రవర్తనలో కనిపిస్తున్న డబుల్ స్టాండర్డ్స్ తనను ఎంతగానో బాధిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎవరి పేర్లను నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె పంచుకున్న ఆ భావోద్వేగపు మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒకప్పుడు తాను చేసిన కొన్ని చిన్న చిన్న పనులను లేదా సాధారణమైన విషయాలను తీవ్రంగా తప్పుపట్టి, తనను నిందితులుగా భావించేలా చేసిన కొందరు వ్యక్తులే.. ఇప్పుడు అదే పరిస్థితుల్లో పాత్రలు తారుమారైనప్పుడు అవే పనులను బహిరంగంగా చేస్తుండటం విచిత్రంగా ఉందని ఆమె ఎత్తిచూపారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మనసారా మెచ్చుకోవడం వంటి చిన్న విషయాలను కూడా కొందరు కావాలనే తప్పుగా చిత్రీకరించారని, పదేపదే ఇతరులకు వివరణలు ఇచ్చుకునేలా చేసి తనను క్షమాపణలు చెప్పే దయనీయ స్థితికి నెట్టారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గతంలో తాను చేస్తే తప్పుగా చూపించిన అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం, సంకోచం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని ఆమె అన్నారు. దీన్ని బట్టి చూస్తే సమస్య అసలు మనం ఏం చేశామన్నది కాదని, అది ఎవరు చేశారన్నదే ఇక్కడ ముఖ్యం అని తనకు స్పష్టంగా అర్థమైందని అనుపమ వాపోయారు. ఇక ఇదే సమయంలో తన సోషల్ మీడియా ఫాలోవర్స్ మరియు నెటిజన్లకు ఆమె ఒక విజ్ఞప్తి చేస్తూ.. తాను ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో బేరీజు వేస్తూ విశ్లేషణలు చేయవద్దని, అనవసరమైన ట్యాగ్‌లు, మెసేజ్‌లతో తనను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. తనకు సోషల్ మీడియా ప్రపంచానికి అతీతంగా నిజ జీవితంలో ఎన్నో సొంత బాధ్యతలు, వ్యక్తిగత పోరాటాలు ఉన్నాయని, కేవలం సోషల్ మీడియాలో ఆన్‌లైన్ ఇమేజ్ కోసం నటిస్తూ బతకలేనని ఆమె కుండబద్దలు కొట్టారు. కొద్ది రోజుల క్రితం తాను ఒక ప్రేమ వ్యవహారం మరియు వ్యక్తిగత కారణాల వల్ల తీవ్రమైన మానసిక ప్రశాంతత కోల్పోయానని అనుపమ స్వయంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సరిగ్గా అదే కోణంలో ఆమె ఈ తాజా పోస్ట్ పెట్టడంతో, అసలు ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు.



ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్‌పై కీలక అప్‌డేట్.. నవంబర్ 3 నుంచి మళ్లీ సెట్స్‌లోకి పాన్ ఇండియా స్టార్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఉండగా, వాటిలో దర్శకుడు హను రాఘవపూడితో చేస్తున్న 'ఫౌజీ' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. కొంతకాలం విరామం తర్వాత ఈ సినిమా చిత్రీకరణను తిరిగి ప్రారంభించేందుకు ప్రభాస్ సిద్ధమయ్యారు. ప్రస్తుతం 'కల్కి 2' చిత్రీకరణలో పాల్గొంటున్న ప్రభాస్.. త్వరలోనే 'ఫౌజీ' సెట్స్‌లోనూ అడుగుపెట్టనున్నారు. నవంబర్ 3, 2026 నుంచి ఈ సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన భాగాన్ని త్వరగా పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'ఫౌజీ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. ప్రభాస్ లుక్, సినిమా నేపథ్యం, యాక్షన్ అంశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హను రాఘవపూడి ఈ సినిమాను పీరియాడిక్ నేపథ్యంలో భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా చారిత్రక నేపథ్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా బడ్జెట్ రూ.700 కోట్లకు పైగా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్, హను రాఘవపూడి దర్శకత్వ శైలి, భారీ తారాగణం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 'ఫౌజీ' చిత్రాన్ని 2027 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళిక సిద్ధం చేసింది. షూటింగ్ తిరిగి ప్రారంభం కానుండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరగనుంది. అయితే చిత్రీకరణ, ఇతర నిర్మాణానంతర పనులు అనుకున్న సమయానికి పూర్తయితేనే ఈ విడుదల తేదీ సాధ్యమవుతుంది.

Edited Printed Published & Owned by DAMA VIJAYA KUMAR. And Printed at VSR Printers, # 1-176, Vakadu Village and post, Vakadu Mandal, Tirupati District, Pin : 524415, A.P.
Published at **VSR** Publications, H.No. 403, Panta Street, Chittoor, Andhra pradesh, Pin : 517501, **EDITOR DAMA VIJAYAKUMAR**, **RNI. NO. APTEL/26/A2367**